# "INFRASTRUCTURE AND WELL BEING SUPPORT"

(*Providing Safe, Health and Resourceful Learning Spaces*)

*Written by*

**S. SURYA NARAYANA**
Govt. D.Ed. College, ITDA,
Rampachodavaram,
Alluri Seethrama Raju (Dt)

**SCHOOL LEADERSHIP ACADEMY**
**SIEMAT – SAMAGRA SHIKSHA**
**ANDHRA PRADESH**

**DEVELOPMENT OF MODULES FOR SCHOOL LEADERSHIP ACADEMY**

# S.No.: (e) 19 INFRASTRUCTURE AND WELL BEING SUPPORT

**THEME: PROVIDING SAFE, HEALTH, AND RESOURCEFUL LEARNING SPACES**

**By**

**S. SURYA NARAYANA**
**M.Sc., (Che..), M.Sc., (Psych.), M.Ed.**

**Lecturer in Foundation of Education**

**Ph. No. 8688290567**
**e.mail. Id : suryabhai3677@gmail.com.**

**GOVT. COLLEGE OF DIPLOMA IN EDUCATION**

**ITDA, Rampachodavaram**
**Alluri Sitharamaraju District**
**Andhra Pradesh – 533 288**

## ABSTRACT


| | Description | Starting Page Numbers |
|---|---|---|
| I. | Introduction | 1 |
| II. | Objectives | 2 |
| III. | Concept | 3 |
| IV. | Related Literature | 23 |
| V. | Methodology of Study | 24 |
| VI. | Interpretation | 25 |
| VII. | Findings | 27 |
| VIII. | Conclusion | 28 |
| IX. | Bibliography | 29 |

# I. INTRODUCTION

"అభ్యాసం కూసువిద్య" ఇది ఒక తెలుగు సామెత. దీని ద్వారా మనం నిరంతర సాధన వల్ల పరిపూర్ణత చేకూరుతుంది అని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకి బోధపడుతుంది. నిరంతర సాధన అనేది మనం చేసే పనిని సులభతరం చేస్తుంది, మరియు ఆసక్తిని కలిగిస్తుంది. విద్యలో విద్యార్థి పాత్ర మరియు ఉపాధ్యాయుని పాత్ర అనేది చాలా ప్రాథమికమైన విషయము. విద్యార్థుల యొక్క అభ్యాసనం సక్రమంగా కొనసాగాలంటే అక్కడ చుట్టూ ఉండే పరిస్థితులు అనుకూలంగా వుండాలి. ప్రతికూల పరిస్థితులవల్ల అభ్యాసనం అనేది కుంటుపడే అవకాశం ఉంది. కాబట్టి మన ప్రభుత్వం దీనిపై సరైన పరిష్కార మార్గాలను సూచించాలి, పరిష్కరించాలి. విద్యను అందించే ఎన్నోరకాల పాఠశాలున్నాయి, వాటిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఇ.ఎం.ఆర్.ఎస్. పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలు, సాంఘిక సంక్షేమ పాఠశాలలు, మండల, జిల్లా పరిషత్ పాఠశాలలు ఇలా ఎన్నో పాఠశాలలు ఉన్నాయి.

విద్యార్థులకు అందుబాటులో హాస్టల్సును కూడా ప్రభుత్వం కల్పించింది. ఇందులో భాగంగా పిల్లల ఆరోగ్యం వారికి కావలసిన పోషకాహారం మొదలైన వాటిపై మరింత దృష్టి పెడుతుంది. పాఠశాలల నిర్వహణకు కావలసిన వనరులను సరైన విధంగా నిష్ప్రయోజనం జరగకుండా చూడవలసిన భాద్యత ఈ ప్రభుత్వంపైన ఉంది.

"ఆరోగ్యమే మహా భాగ్యం" అంటే ఆరోగ్యమే ప్రాథమిక అంశము. అయితే ప్రతీ వ్యక్తి తన జీవిత కాలంలో ఆరోగ్యంపట్ల ఎంత శ్రద్ధ తీసుకోవాలి? ఏ విధంగా మనుగడ సాగించాలి? ఎప్పుడు ఏ విధంగా ఆలోచించాలి? ఇవన్నీ మనం మానసిక ప్రతిమలద్వారా ప్రతిభింబిస్తాయి. మానసిక ఆరోగ్యం అనేది సంపూర్ణ అభివృద్ధిని సాధించేలా చేస్తుంది. మన సంస్కృతి అనేది ముందు తరాలకు అందించేలా ఆ సమాచారాన్ని పుస్తకాలో నిగూడికరించేలా చేయాలి. అంటే టెస్టిమోని పద్ధతిలో జరగాలి. జన జీవన స్రవంతి సరిగా కొనసాగేలా తన విద్యార్థులను ముందుకు నడిపించాలి.

పూర్వకాలం నుండి ప్రస్తుత తరం వారికి కూడా నాగరికత అనేది అంచెలంచెలుగా అంటే గింజ నుండి చెట్టువలె ఏ విధంగా ఎదుగుతుందో ఇక్కడ కూడా సాంకేతికత ప్రభావం మాటలకే అందనంత ఎత్తుకు నానాటికి పెరుగుతూ వస్తుంది. టెక్నాలజీ ద్వారా మన ఆలోచనలు భిన్నంగా వికాసం చెందుతాయి. మనయొక్క నైపుణ్యాలను అభివృద్ధి పరచుకునేలా సహాయ పడేది ఈ సాంకేతికత. భిన్న ఆవిష్కరణలు మనచుట్టూ ప్రతిరోజూ రంగుల రాట్నంలా పరిభ్రమిస్తూ ఉంటుంది.

మనిషి నిర్ణయాలనే వి జీవిత గమనాన్ని చూపించే దిక్సూచిలా పనిచేస్తూ వుంటాయి. సరైన సమయాల్లో నిర్ణయాలు చేయటం అంత ఆషామాషి కాదు. ఒక మ్యుజిషియన్ తన మంత్రంతో ఏ విధంగా మేజిక్ చేసి అందర్ని ఆకర్షిస్తాడో అలాగే మనం తీసుకునే నిర్ణయాలు యెదుటివారిని ఆకర్షించేలా చేయటం మన చేతుల్లోని పని. కాబట్టి మనం పిల్లల సమగ్రాభివృద్ధిని సాధించేలా ముందుకు తీసుకెళ్లడానికి మనవంతు భాగస్వామ్యం అంధిస్తూ విద్యార్థి లోకాన్ని స్వర్గధామాన్ని మరిపించే విధంగా పయనింపజేద్దాం!

# II. OBJECTIVES:

- అభ్యాసనంలో భాగంగా మనకు అందుబాటులో వుండే వనరులను ఉపయోగించుకోవటం.
- విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఇచ్చే సూచనలను యివ్వటం.
- విద్యార్థులకోసం నిర్మించే భవనాల నిర్మాణం గురించి అధ్యయనం చేయడం.
- గిరిజన విద్యార్థులను ప్రగతి పథం వైపు పయనింపజేయడం.
- పిల్లల అభ్యాసన అంటే ఎన్.జి.వొ.లు మరియు ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అలుపెరుగన పోరాటాన్ని తమ కార్యకలాపాల ద్వారా నిర్వహించడం.
- మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత వసతి సౌకర్యాలు, ఉచిత యూనిఫారములు, స్కాలర్షిప్‌లు, మెరిట్ స్కాలర్షిప్‌లు మొదలైనవి పటిష్టవంతం చేయడం.
- గిరిజన విద్యార్థి సంఘాలు అభివృద్ధికరమైన సమావేశ కార్యక్రమాలు చేపట్టడం.
- సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం.
- తల్లిదండ్రులు విద్యా నిర్వహణలో వారి పాత్రలో కొనసాగేలా చేయడం.
- గిరిజన సమూహాల యొక్క లక్ష్యాలకు అనుగుణంగా నిజమైన ఆశల పల్లకీలో విహరింప చేయడం.
- పాఠశాలకు కావలసిన సౌకర్యాలను కల్పించడం.
- మనోధైర్యాన్ని విద్యార్థులలో పెంపొదించడం.
- సాంకేతికత ప్రాధాన్యతను తెలియజేయుట, దాన్ని మన జీవితంలో సరైన విధంగా ఉపయోగించేలా చేసే విధానాన్ని చేపట్టడం.
- గిరిజనులలో నాయకత్వ లక్షణాలను పెంపొదించడం.
- గిరిజన విద్యార్థులకు కేరీర్ గైడెన్సు అందించడం.

# III. CONCEPT:

## ఎ) బిల్డింగ్ ఫర్ బిలాంగింగ్ః

పాఠశాల తరగతి గదిలోనే భవిష్యత్ తరాల నిర్మాణం జరుగుతుంది. కాబట్టి తరగతి గదులు సుందరమైనవిగా తీర్చి దిద్దడానికి ప్రభుత్వం వారు సౌకర్యాలను అందించాలి. అదే విధంగా ఉపాధ్యాయులలో కూడా దాన్ని నిర్వహించే సామర్ధ్యాని కలిగి వుండాలి. విద్యార్ధులలో, ఉపాధ్యాయులలో కూడా ఎన్నో వ్యత్సాసాలు ఉంటాయి. ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్ధి, కావున నిరంతర కార్య నిర్వాహకుడు కావాలి. అలసత్వం సరైనది కాదు. ఉపాధ్యాయుడు విద్యార్ధులకు కావలసిన సౌకర్యాలను అందుబాటులో ఉండేలాగ తన విధిని నిర్వహిస్తూ పాఠశాల అవసరాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది.

రాజీవ్ విద్యా మిషన్ ద్వారా సమాజ సాధికారత కోసం పాఠశాల లకు మౌళిక వసతులు కల్పించ వలసిన అవసరం వుంది. వీటికోసం ప్రణాళిక వ్యయములో 33 శాతం బడ్జెట్‌ను భవన నిర్మాణాల కోసం కేటాయించడం జరిగింది. పాఠశాలలకు నూతన భవనాలు, అదనపు తరగతి గదులు, యితర మౌళిక వసతుల అవసరాలను మండల విద్యాశాఖాధికారుల ద్వారా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు మరియు రాజీవ్ విద్యా మిషన్ ఛైర్మన్ వారి ద్వారా భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ఈ మౌళిక వసతుల నిర్మాణాలను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నాణ్యతతో సకాలంలో పూర్తి చేయవలసి వుంటుంది.

పాఠశాల భవన నిర్మాణమునకు గాని లేదా ఏ యితర మౌళిక సదుపాయాల కల్పనకు గాని అంచనా విలువలకు అనుగుణంగా రాజీవ్ విద్యా మిషన్ నుండి సంబంధిత పాఠశాల మేనేజ్‌మెంటు కమిటీలకు నేరుగా నిధులు విడుదల చేయడం జరుగుతుంది. భవన నిర్మాణం జరిగిన తర్వాత డిప్యూటి ఇంజనీరింగు వారు ధృవీకరించిన వాల్యుయేషన్ సర్టిఫికెట్ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిధులు బ్యాంకు నుండి విత్‌డ్రా చేయాలి. భవన నిర్మాణ సమయంలో క్యూరింగ్ సరిగా చేయించుట, నిర్మాణానంతరం కనీసం సంవత్సరానికి ఒకసారి ఎల్ల వేయించేలా పాఠశాల విద్యా కమిటి వారు శ్రద్ధ చూపాలి. ఇదివరకే నిర్మాణము జరిగి ర్యాంపు లేని పాఠశాలకు రెయిలింగుతో కూడిన ర్యాంపుల నిర్మాణం జరిగేలా చూడాలి. అన్ని హంగులతో పాఠశాలను నిర్మించి విద్యార్ధుల చదువుకు నాడూ–నేడు కార్యక్రమము అనుకూలంగా వుండేలా చేసింది. ప్రతీ పాఠశాలకు టాయిలెట్ సౌకర్యం, మంచినీటి సదుపాయాలు, ఫర్నిచర్స్, రికార్డులను భద్రపరచడానికి ఐరన్ బీరువాలను అందించాలి. పాఠశాల భవనాల ఆకారం U, L, W, మరియు H ఆకారాలలో వుండాలి. ఎప్పుడైనా ఫైర్ ఏక్సిడెంట్ జరగకుండా ఉండటానికి గాలి విశాలంగా వీచే విధంగా నిర్మాణం జరగాలి. విద్యార్ధుల హాస్టలులో సకల సౌకర్యాలు అనగా విశాలమైన గదులు, టాయిలెట్స్, వరండాలు, స్టడీ రూమ్స్, సిక్ రూమ్స్ ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా హాస్టల్సులో కూడా గార్డెనును అభివృద్ధి చేయాలి. విద్యార్ధులు సిక్ అయినపుడు వారికి ప్రక్కనే నర్సులు 24 గంటలు అందుబాటులో వుండేలాగ మరియు వారికి తగిన ప్రోత్సాహకాలు అందించేలా చేయాలి. పౌష్టికాహారం అందించాలి.

సరైన సమతుల్య ఆహారం అందించాలి. శుభ్రత, పరిశుభ్రత అందరూ పాటించేలా చర్యలు తీసుకోవాలి. హాస్టలులో వండే పదార్థాలు ఫుడ్ పాయిజన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన అన్ని పాఠశాలలు వారి ఇళ్లకు దూరంగా వుండటం వల్ల అదే విధంగా విద్యార్థులు రాకపోకల సమయాలలో ఎన్నో ఇబ్బందులు యెదుర్కొంటున్నారు. తద్వారా గిరిజన విద్యార్థులు పాఠశాలలకు సరైన సమయానికి అందరూ రావడం లేదు. రాజ్యాంగంలో పేర్కొన్న 45వ ఆర్టికల్ ప్రకారం 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాలు గల పిల్లలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండేలా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. అలాగే 86వ రాజ్యాంగ సవరణ చట్టం 2002 ప్రకారం 21ఎ అనేది విద్యను ప్రాథమిక విద్యగా పరిగణించాలని నిర్దేశించడమైనది. ఆర్.టి.ఇ. యాక్ట్ 2009 అనేది ఈ చట్టం ఏప్రిల్ 1, 2010 నుంచి భారత దేశమంతటా (జమ్మూ, కాశ్మీరు మినహా) అమలులోకి వచ్చింది.

పాఠశాల లేని ఆవాస ప్రాంతాల్లో నూతనంగా పాఠశాల ఏర్పాటు చేయాలంటే, ఎస్సీ/ఎస్టీ ఆవాస ప్రాంతాలలో 200 మంది జనాభాకు తగ్గకుండా ఇతర ఆవాస ప్రాంతాల్లో కనీసం 300 జనాభా తగ్గకుండా ఉండాలి. పాఠశాల ఏర్పాటు చేసే ఆవాస ప్రాంతానికి కనీసం 1 కిలోమీటరు పరిధిలో పాఠశాల లేని చోట నూతన పాఠశాల మంజూరు చేస్తారు. విద్యా హక్కు చట్టం ద్వారా 1 నుండి 8 వ తరగతి చదువుతూ దారిద్ర్య రేఖ దిగువనున్న పిల్లలకు సంవత్సరానికి 2 జతల ఉచిత యూనిఫారం అందచేయబడుతుంది. పాఠశాలకు కాలవసిన మౌళిక వసతులు, తగినంతమంది ఉపాధ్యాయులు, తరగతి గదులు, విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం, మరుగు దొడ్లు మొదలైనవి కల్పిస్తుంది.

**రాజీవ్ విద్యా మిషన్ (S.S.A) లో అమలవుతున్న కార్యక్రమాలుః**

1. పాఠశాలలు అందుబాటుః

   ఎ. ప్రాథమిక పాఠశాలలుః ఆవాస ప్రాంతాల్లో 5 నుండి 10 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు కనీసం 25 మంది వుండి 200 పైగా జనాభా కలిగి 1 కిలోమీటరు పరిధిలో నైబర్‌హుడ్ పాఠశాల లేనట్లైతే నూతన పాఠశాల ఏర్పాటు చేయడం.

   బి. ప్రాథమికోన్నత పాఠశాలలుః ఆవాస ప్రాంతాల్లో 5వ తరగతి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు కనీసం 25 మంది ఉండి 3 కిలోమీటర్ల పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల (1 నుండి 8వ తరగతి) లేనట్లైతే ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పాటు చేయడం.

2. ఉపాధ్యాయులుః

   ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాథమికోన్నత తరగతులలో ప్రతీ తరగతికి ఒక ఉపధ్యాయున్ని నియమించుకునే సౌకర్యం ఉంది.

| తరగతులు | నమోదైన విద్యార్థుల సంఖ్య | అవసరమైన ఉపాధ్యాయుల సంఖ్య |
|---|---|---|
| 1 నుండి 5వ తరగతి వరకు (ప్రాథమిక తరగతులు) | 60 వరకు | 2 |
| | 61–90 వరకు | 3 |
| | 91 – 120 వరకు | 4 |
| | 121 – 200 వరకు | 5 |
| | 150 మందికంటే ఎక్కువ విద్యార్థులుంటే | 5 గురు + 1 హెచ్.ఎం. |
| | 200 మందికంటే ఎక్కువ | 1:40 (ప్రధానోపాధ్యాయులు మినహా) |
| 6 నుండి 8 వరకు ప్రాథమికోన్నత తరగతులు | I. కనీసం 1 తరగతికి ఒక ఉపాధ్యాయుడు అంటే | |
| | 1. సామాన్య శాస్త్రం/గణితం | 1 |
| | 2. సాంఘిక శాస్త్రం | 1 |
| | 3. భాషోపాధ్యాయులు | 1 |
| | II. ప్రతి 35 మంది విద్యార్థులకు ఒక అదనపు ఉపాధ్యాయుడు | |
| | III. నమోదైన విద్యార్థుల సంఖ్య 100 కంటే ఎక్కువ వుంటే | |
| | 1. పూర్తి కాలం పనిచేసే ప్రధానోపాధ్యాయులు | |
| | 2. పార్ట్ టైమ్ విద్యా వాలంటీర్లు | |
| | ఎ. కళా విద్య | 1 |
| | బి. ఆరోగ్యం మరియు | 1 |
| | శారీరక విద్య | 1 |
| | సి. పని అనుభవం | 1 |

## 3. అదనపు తరగతి గదులుః

ప్రతీ ప్రాథమిక పాఠశాలకు కనీసం వరండలాతో కూడిన 2 గదులతో పాటు ప్రధానోపాధ్యాయులు గది / కార్యాలయం / స్టోర్ రూమ్ ఉండాలి. ఏదైన పాఠశాలలో తరగతి గదులతో పాటు అదనంగా ఉన్న గదులలో ఒకదాన్ని ప్రధానోపాధ్యాయుని గది/కార్యాలయం/స్టోర్ రూమ్‌గా పరిగణించబడును. ఉపాధ్యాయుల సంఖ్య పెరిగిన కొలది ఉపాధ్యాయ పోస్టులకు సమానమైన తరగతి గదులుండును. ప్రధానోపాధ్యాయుని గది అదనం.

4. మరుగుదొడ్లు:

బాలబాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల సదుపాయం ఏర్పాటు చేయడం.

5. త్రాగునీటి సౌకర్యం:

ప్రతీ పాఠశాలకు త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటుకు కృషి చేయడం.

6. విద్యుత్ సౌకర్యం :

ప్రతీ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు విద్యుత్ సౌకర్యం కల్పించబడింది.

7. పాఠశాల భవనాల నిర్వహణ మరియు స్వల్ప మరమత్తులు:

3 గదుల వరకు గల పాఠశాలకు రూ. 5000 /- లు, 4 గదులు మరియు అంతకంటే ఎక్కువ గదులు గల పాఠశాలకు రూ.10,000/-లు ప్రతీ సంవత్సరం అందచేయబడును.

8. భారీ మరమత్తులు :

భారీ మరమత్తులు క్రింద కనీసం 10 సంవత్సరాల పైబడి నిర్మాణం జరిగిన భవనములకు ప్రతీ సంవత్సరం 5 శాతం పాఠశాలలకు అవసరమైన నిధులు మంజూరు చేయబడతాయి.

9. పాఠశాల గ్రాంటు:

పాఠశాల అవసరాల కొరకు ప్రాథమిక పాఠశాలకు రూ.5000/-లు మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత తరగతులకు కలిపి రూ.5000/-లు మరియు రూ.7000/-లు మొత్తం రూ.12,000/-లు స్కూలు గ్రాంటు అందచేయబడును.

10. నూతన ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలలకు బోధనాభ్యాసన పరికరాల గ్రాంటు (T.L.E.):

నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతీ ప్రాథమిక పాఠశాలకు 20,000 రూపాయలు మరియు ప్రాథమికోన్నత పాఠశాలకు 20 వేల నుంచి 50 వేల రూపాయలు చొప్పున T.L.E. కొనుగోలుకు నిధులు ఇవ్వబడును. ప్రస్తుతం 1 నుంచి 7 తరగతి వరకు నిర్వహిస్తున్న ప్రాథమికోన్నత పాఠశాలలలో 8వ తరగతి ప్రవేశపెట్టినట్లైతే అదనంగా 15 వేల రూపాయలు మంజూరు చేయబడతాయి.

11. ఉపాధ్యాయ గ్రాంటు:

ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయునికి రూ.500/-లు చొప్పున ఉపాధ్యాయ గ్రాంటు ఇవ్వబడును.

12. ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు:

సంవత్సరంలో 20 రోజులు (10 రోజులు మండల స్థాయి, 10 రోజులు పాఠశాల కాంప్లెక్స్ స్థాయి) ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు, నూతనంగా నియమించబడిన ఉపాధ్యాయులకు 60 రోజులు, ఇంతవరకు శిక్షణ పొందని (అన్ ట్రైన్డ్) ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే సౌకర్యం కలదు. మండల స్థాయిలో శిక్షణకై

రోజుకు ఉపాధ్యాయునికి 100 రూపాయలు చొప్పున కాంప్లెక్స్ పాఠశాల స్థాయిలో రోజుకు 50 రూపాయలు చొప్పున ఇవ్వబడును.

13. సమాజ సభ్యులకు శిక్షణా కార్యక్రమముః

ప్రతి సంవత్సరం ఒక్కొక్క పాఠశాల నుండి 6గురికి ఒక్కొక్క గ్రామ పంచాయితీ, వార్డు నుండి 4గురికి 6 రోజులు పాటు శిక్షణ ఇవ్వటం జరుగును. ఇందులో 3 రోజులు రెసిడెన్షియల్ పద్ధతిలో, మరో 3 రోజులు నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించే శిక్షణకు రోజుకు ఒక్కొక్క సభ్యునికి 100 రూపాయలు చొప్పున, నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించే శిక్షణకు రోజుకు 50 రూపాయలు ఖర్చు చేయబడును.

14. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు :

సంవత్సరంలో ప్రత్యేక అవసరాలు గల ప్రతీ విద్యార్థికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి 3000 రూపాయలు సౌకర్యం కలదు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి తీవ్ర, అతి తీవ్ర వైకల్యం గల పిల్లలకు రీసోర్స్ టీచర్ల ద్వారా ఇంటి వద్దనే విద్య అందించటం జరుగుతుంది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలలో పాఠశాలలో చేర్పించుటకు అవకాశంగల పిల్లలను పాఠశాలలో చేర్పించటం వారిని కొనసాగించుట, పిల్లలకు అవసరమైన బోధనోపకరణములు సరఫరా చేయటం, అవసరమైన పిల్లలకు శస్త్ర చికిత్సలు చేయించడంలో సహాయం అందించడం. ప్రత్యేక అవసరాలుగల పిల్లల కొరకు శిక్షణ పొందిన రీసోర్సు ఉపాధ్యాయులును నియమించడం జరుగుతుంది.

15. వినూత్న కార్యక్రమాలు :

ఎస్సీ/ఎస్టీ పిల్లల విద్య, బాలికల విద్య, పూర్వ ప్రాథమిక విద్య, మైనార్టీ పిల్ల విద్య, పట్టణ అణగారిన పిల్లల విద్య, మరియు కంప్యూటర్ విద్యలో వినూత్న కార్యక్రమాలు చేపట్టడం.

16. మండల రీసోర్సు కేంద్రాలు, పాఠశాల సముదాయ గ్రాంటుః

మండల రీసోర్సు కేంద్రానికి 90 వేల రూపాయలు మరియు స్కూలు కాంప్లెక్స్ 25 వేల రూపాయలు విడుదల చేయబడును.

అలాగే సమావేశాలు, ప్రయాణ భత్యాల క్రింద నెలకు 2500/- రూ.లు మరియు 1,000/- రూ.లు, 25,000/- రూ.లు విడుదల చేయబడును.

అలాగే సమావేశాలు, ప్రయాణ భత్యాల క్రింద నెలకు రూ.2500/-లు మరియు రూ.1000/-లు చొప్పున 12 నెలలకు విడుదల చేయబడును.

## 17. బడి బయట పిల్లలకు విద్యావకాశాలుః

బడి బయట పిల్లలను వయస్సుకు తగిన తరగతిలో నమోదు చేయించుటకు వారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుటకు R.S.T.C., N.R.S.T.C. వర్క్‌సైట్ పాఠశాలలు, సీజనల్ హాస్టల్స్ మొదలైనవి ఏర్పాటు చేయాలి.

అనాధ పిల్లలు, వీధి బాలలు, బాల కార్మికుల వివరాలను హెల్ప్ లైను ద్వారా సేకరించి (ట్రాన్సిట్ హోమ్) లలో చేర్పించి విద్యను అందించడం.

మానవ మనుగడ విద్యపై ఆధారపడి ఉంది కాబట్టి విద్యకు కావలసిన సౌకర్యాలను 100 శాతం సమకూర్చినపుడు, మరియు టీచర్స్ సరైన రీతిలో ఉపయోగించినపుడు విద్యార్థులు విద్యను అభ్యసించగలుగుతారు.

## బి) సేఫ్ స్కూల్స్, సేఫ్ స్టూడెంట్స్ః

భారత సమాజంలో అంతరాలు అనేవి నాటి నుండి నేటివరకు చూస్తూనే వున్నాము. భారతీయులను ఏకతాటిపై నడిపించాలంటే అందరూ ఐక్యతను చూపించాలి. భారత దేశ జీవన విధానాలనుబట్టి ధనిక, పేద, ఉన్నత, నిమ్న కులాలు, పట్టణ, గ్రామీణ ప్రజలు గుర్తింపబడిన భాషలు కలవారు , ఆరోగ్య వంతులు, బలహీనులు, అంగవైకల్యం లేని సాధారణ పిల్లలు, అంగవైకల్యం గలవారు, బుద్ధిమాంద్యం లేనివారు, బుద్ధిమాంద్యం గలవారు, తెలివైనవారు, స్త్రీలు, పురుషులు ఇలా ఎన్నో తారతమ్యాలు ప్రజల మధ్య కనబడతాయి.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు మరియు స్త్రీలకు హక్కులు, స్వేచ్ఛ అందుబాటులో వుండేవి కావు. వీరు పూర్వకాలంలో అపరిశుభ్రమైన వృత్తులను చేసేవారు. వీరియొక్క వృత్తులను బట్టి సమాజానికి వెలుపల వుండుటకే వీరిని అంటరానివారని పిలిచేవారు. దేశంలో అంటరానివారిపై వర్ణ క్రమ ధర్మాలు, కులవ్యవస్థ, మూఢనమ్మకాలు, సాంఘీక దురాచారాలు, పేదరికం మొదలైన అంశాలు ప్రభావితం చేసాయి. మన సమాజంలో కుల వ్యవస్థ వెలుపల వున్న సముదాయాలే షెడ్యూల్డు తెగలు. వీరు కొండ ప్రాంతాలలో, అడవుల్లో కోస్తా ప్రాంతాల్లో, ద్వీపాల్లో, ఎడారులలో జీవిస్తున్నారు. ఒకప్పుడు రాజరిక పాలన వుండేది, తర్వాత సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయి, గిరిజనుల పట్ల ప్రభుత్వ అభివృద్ధి విధానం చాలా వెనుకబడి వుండటం చేత వారి పిల్లలు కూడా విద్యకు దూరమై వుండేవారు. గిరిజనులు మత సమూహాలుగా విడిపోవడం జరిగింది. వారి పిల్లలు మానసికంగా, సామాజికంగా విద్యలో వెనుకబడి వున్నారు. షెడ్యూలు తెగల అభివృద్ధికి రాజ్యాంగం ఎన్నో అవకాశాలు కల్పించింది. గిరిజనులు వారి జీవన వృత్తికి సంబంధించిన విషయాలపై ఎక్కువ దృష్టి నిలుపుట చేత పిల్లలను పాఠశాలకు పంపించటం లేదు. గిరిజన తెగలు / సముదాయాల వారు అనగా ముండా, వోరిన్, హూ, సంతాలే, సవర, భగత మొదలైన సముదాయాలు ఉన్నాయి. గిరిజన వ్యవసాయ భూములు కొండ ప్రాంతాల్లో దట్టమయిన అడవులలో వుంటాయి.

వ్యవసాయం చేసే భూములలో 'డాన్' అని 'తని' అని వ్యవహరిస్తారు. ఏదేమైనప్పటికి గిరిజనులలో ప్రస్తుతం కొంతమంది జాతిరత్నాలుగా తీర్చి దిద్దబడ్డారు. కాని ఇంకా కొంతమంది గిజనులు విద్యలో వెనుకబడి వున్నారు. వారిని విద్యవైపు మళ్లించాలి. ఇంకా యిప్పటికీ వివక్షతను చూపిస్తున్నారు. కాబట్టి లింగ వివక్షత లేకుండా బాల బాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాలి. విద్యార్థుల పట్ల వివక్షత చూపరాదు. కుల మత బేధాలు చూపడం వలన గిరిజన బాల బాలికలు విద్యలో వెనుకబడిపోతున్నారు. గిరిజన విద్యార్థుల పట్ల వివక్ష రాహిత్య చర్యలను చేపట్టాలి. ఎక్కువ, తక్కువ బేధము లేకుండా సమాజంలో వారి భాగస్వామ్యం అయ్యేలా ప్రోత్సాహాన్ని అందించాలి.

గిరిజనులలో కూడా అందరు ఆర్‌టిఇ-యాక్ట్ 2009 ప్రకారం విద్యను అభ్యసించాలి. 6 నుండి 14 సంవత్సరాల పిల్లలందరూ విద్యా అవకాశాలు అందిపుచ్చుకోవాలి. గిరిజనుల జీవనాధార, కట్టుబాట్లు, ఆచార సాంప్రదాయాలు, ఇతరులకు భిన్నంగా వుండి ఇతరులను ఆకర్షింపచేస్తాయి. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని ఆలోచించకుండా మన పనులను మనం సక్రమంగా చేసుకుంటే, సమాజంలో ఏ ఒక్కరూ మన పట్ల విచక్షణ చూపించడానికి ముందూ వెనుక ఆలోచిస్తారు. ప్రతి గిరిజన విద్యార్థి ఉన్నత చదువు అభ్యశించేలా వారిని ప్రోత్సహించాలి. అందరూ సమానులే అనే నినాదంతో గిరిజనులను కూడా సమాజంలో మమేకమయ్యేలా చూడాలి. గిరిజనులకోసం ఎన్నో ఎడ్యుకేషనల్ కోర్సులు, ఉద్యోగ సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుంది. ఈ అవకాశాలను గిరిజన విద్యార్థులందరూ ఉపయోగించుకొని తమ జీవితాలను సాఫీగా కొనసాగేలా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి.

భారత దేశం పితృస్వామ్య వ్యవస్త కలిగిన దేశం. మన కుటుంబ వ్యవస్తలో ఆడవారికి తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు మనం కొన్ని సందర్భాలలో చూస్తుంటాము. విద్య, ఉద్యోగం, ఆరోగ్య పరంగా మహిళలు వివక్షతకు లోనౌతున్నట్లు మన దేశ గణాంకాలు వివరిస్తున్నాయి.

నీవు బాగా చేస్తున్నట్లు నీకు ఎలా తెలుస్తుంది. అంటే అది నీ నిష్పాదన మీదే ఆధారపడ ఉంటుంది. విద్యార్థులు సమాజములో ఊర్ధ్వముఖంగా ఎదగాలి. విద్యార్థులలో లక్షణాంశాలు వివిధ వికాసాలపై ఆధారపడి ఉంటుంది. మానసికంగా, భౌతికంగా, నైతికంగా, ఉద్వేగ వికాస పరంగా ప్రవర్తించే పిల్లల ప్రవర్తనను అర్థం చేసుకొని దాని ఆధారంగా విద్యను అందించాలి. గిరిజన విద్యార్థులపట్ల వివక్షాణారాహిత్య చర్యలను రూపు మాపాలి. కంచె చేను మేస్తే కాపాడేవాడు ఎవరు? కాబట్టి మనిషి నిస్వార్థాన్ని వదలాలి. స్వార్దాన్ని వీడాలంటే నిస్వార్థ పనులను నిర్వహించాలి. విద్యార్థులను మార్కుల పరంగా వారిని ఏడిపించకూడదు.

పిల్లల ప్రవర్తన నాటి నుండి నేటి వరకు ఎటు పయనిస్తుందో గ్రహించాలి. ఇప్పటి జనరేషన్ పిల్లలు అధిక ఉద్వేగానికి లోనౌతున్నారు. దానికి కారణాలు వెతకాలి. సానుకూల పరిస్థితులు కల్పించాలి. విద్యార్థుల ఆలోచనా ధోరణి మార్చాలి. కాని ఇంతకు ముందు శిక్షలు అనేవి విద్యార్థుల ప్రవర్తనను సరైన

దారిలో పెట్టేవి. కాని ఇప్పుడు శిక్షలు అంటే ఉపాధ్యాయులు జైలుకు వెళ్లవలసిన పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో విద్య ముందుకు వెళ్లటం కష్టం. విద్యలో రివార్డ్స్, ఫనిష్మెంట్సు రెండు విజయానికి నాందే కాని శిక్షలు ఎవరెస్టు శిఖరాన్ని మించకూడదు. ఆ శిక్షల వల్ల పిల్లలు మానసికంగా కృంగిపోకూడదు.

ఉపాధ్యాయులు మగ పిల్లలను, ఆడ పిల్లలను వేరు వేరుగా చూడకూడదు. మన కార్య కలాపాల వల్ల మన సంభాషణ వల్ల ఆ తేడా వారిలో కలుగుతుంది. అది వారి వయస్సులపై దెబ్బ తీయడం జరుగుతుంది. అపసామాన్య పిల్లల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. వారికి కావల్సిన అవసరాలను సంపూర్ణంగా అందించాలి.

ఒక వ్యక్తికి హాని కలిగించటంలో మరొక వ్యక్తి యొక్క ప్రవర్తన విధానాలను ధౌర్జన్యం అంటారు. దూకుడు అనేది వివిద ప్రవర్తనల సమ్మేళనంగా పేర్కొనబడుతుంది. ఇందులో దూకుడు, ధౌర్జన్యం, శారీరక పోరాటం, దోపిడి, మాన భంగం, ఆత్మహత్య మొదలగునవి అనేక ప్రవర్తనలు మిళితమై ఏక రూపంగా ఉంటాయని మానసిక శాస్త్రవేత్తలు ధృవీకరించారు.

ధౌర్జన్యం అనే ప్రవర్తన జీవన విధానంలో వ్యక్తితో పాటు పెరుగుతూ 4 ఏండ్ల వయస్సు తర్వాత క్రమంగా తగ్గుతూ ఉంటుంది. ఈ ప్రవర్తన గలవారిని పరిశీలిస్తే 7 సంవత్సరముల వయస్సు వరకు 67 శాతం, 15 సంవత్సరాల వయస్సు వరకు 33 శాతం ధౌర్జన్య స్థితిలో కొనసాగుతారని పరిశోధనలు తెలుపుతున్నాయి. (మెఫ్టిటీ 1993) పాఠశాల పూర్వ దశలో ధౌర్జన్య ప్రవర్తన గలవారిలో యుక్త వయస్సుకు వచ్చేనాటికి 50 శాతం మంది ఇంకనూ అదే స్థితిలో కొనసాగుతున్నట్లుగా కాంప్‌బెల్ అనే శాస్త్రవేత్త 1999 లో ప్రకటించినారు.

పిల్లలెందుకు దూకుడు స్వభావంతో ఉంటారంటే సాంప్రదాయక స్థాయిలో గతంలో ప్రవర్తన సమస్యలపై జరిగిన పరిశోధన ఫలితంగా దూకుడు స్వభావం పిల్లలలో ఏర్పడుటకు కారణం. మాతృ శిశు సంబంధాలుగా పేర్కొనడం జరిగింది. కాని నవీన కాలంలో మనో వైకల్య శాస్త్ర అధ్యాయన వేత్తలు వికాస సూత్రము, మనో వైకల్య సూత్రమును సోధించి కారణాలు అన్వేషించారు.

దూకుడు స్వభావం పెరుగుదలకు బహుళ కారకాలు తోడ్పడతాయని ఇందుకు శిశువు పోషణా స్థితి అస్థిర చరాలుకూడా జతకూడతాయని తెలిపారు. దూకుడు తనం బాల్యంలో ఏర్పడి అది వయస్సుతో పాటు పెరిగి పిల్లలను అపరాధశీలులుగా, నేర ప్రవృత్తిగల వారుగా తయారు చేయును. తొలిదశలోనే వాటిని గుర్తించి సరైన పద్దతులలో వారిని క్రమ శిక్షణలో ఉంచిన యెడల భవిష్యత్‌లో వారిలో ప్రవర్తన సమస్యలు ఏర్పడవు. ప్రారంభ దశలోనే వారిలో మార్పులు తేలేనిచో “మొక్కై వంగనిదే మానై వంగునా”? అన్న రీతిలో అసాంఘిక శక్తులుగా ఎదిగి దేశ ద్రోహులుగా, ఖూనీ కోరులుగా, దోపిడి దొంగలుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

పిల్లలు తమ వయస్సుల వల్ల ఇతర అసాంఘిక శక్తుల వల్ల గాని భాదించుట (బుల్లీయింగ్) వల్ల వారు తీవ్ర మానసిక వ్యధకు లోనగుటను గుర్తించటం తల్లిదండ్రులకు, పెద్దలకు చాలా కష్టం. పిల్లలు కూడా వారి భాదను ఇతరులకు చెప్పటానికి ఇష్టపడరు. ఎందుకంటే పిల్లలదే తప్పుగా భావించి పెద్దలు తిడతారేమోననే భయం. తల్లిదండ్రులు, పెద్దలు తరచుగా పిల్లలను ఈ క్రింది విషయాలలో జాగ్రత్తగా పరిశీలించాలి.

1. బయటికి కనిపించని శరీర గాయాలేమైనా వారికి తగిలినవా?
2. బడికి వెళ్ళేందుకు భయపడుతూ, పాఠశాల సమయంలో శరీరం అస్వస్థకు గురి కావటం, ఒళ్లంతా చెమట పట్టడం, తరచుగా మూత్ర విసర్జన చేయటం.
3. పాఠశాలలో సక్రమముగా ఉండక పోవటం.
4. ఆల్కాహాలు వంటి మత్తు పదార్థాలు సేవించటం.
5. ఆత్మహత్య ప్రయత్నం చేయటం.
6. పడకలలో మూత్ర విసర్జన, నిద్రలో ఉలిక్కి పడటం.
7. డబ్బులు అడగటం, దొంగిలించటం.
8. సరిగ్గా ఆహారం తీసుకోకపోవటం.
9. అకస్మాత్తుగా ఆతృతకు గురి కావటం, కోపంగా ప్రవర్తించటం, సరిగ్గా మాట్లాడక పోవటం.
10. తనుకు తాను హాని కలిగించుకోవటం.
11. ఇతరులను భాదించటం మొదలైనవి.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గాని వారి పిల్లలు భాదించబడినట్లుగా గుర్తించిన వెంటనే

1. వారు భాదించబడుటకు కారణాలు తెలుసుకోవాలి.
2. వారి ప్రవర్తన నైపుణ్యాల పెంపుదలకు కృషి చేయాలి.
3. వారికి సరైన వైద్య సదుపాయాలు కల్పించాలి.
4. వారితో ఎక్కువగా సమయం గడిపి వారిలోని అభద్రతా భావం తొలగింపజేసి వారికి మనో ధైర్యం కల్పించాలి.
5. వారిని భాదించిన వ్యక్తులు ఎవరో తెలుసుకొని కారణాలను విచారించి ఆ వ్యక్తుల కుటుంబ సభ్యులతో వారి ప్రాంతంవారితో మాట్లాడి సమస్య సరిష్కరించాలి.
6. వారిని సంఘజీవనంలో కలిపి వారు నష్టపోయినదేమిటో వారు తెలుసుకొనేటట్లు చేయాలి.
7. వారికి సరైన మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ జరిపించాలి.
8. సామాజిక జీవనంలో హింసకు, ధౌర్జన్యానికి తావు లేదని శాంతియుతంగా స్నేహభావంతో, సహకార భావంతో మెలగాలని బోదించాలి.

పిల్లలలో సామాజిక ప్రవర్తన కలిగించి, గౌరవ భావంతో మెలిగేటట్లు తగిన శిక్షణ యివ్వాలి.

## సి) న్యూట్రీషన్, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ః

పిల్లల ఆహారంలో పోషక విలువల పట్ల మనం అత్యంత జాగ్రత్త వహించాలి. ముఖ్యంగా చిన్నపిల్లల కంటే కౌమార దశలోని పిల్లలకు పోషణ కలిగిన ఆహారం తీసుకోవలసిన అవసరం మరింత ఎక్కువ. ఎందుకంటే ఈ వయస్సులో శారీరకంగా వారి ఎదుగుదల జీవితంలోనే మిగతా దశలన్నిటికంటె ముఖ్యము. ఇందుకు సరిపడా పోషక పదార్థాలు అందకపోతే అది వారి ఎదుగుదలకు ఆటంకము కలిగిస్తుంది. పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం సరిగ్గా అందించగలిగితే వారు బాగా ఎదగడానికి అవకాశం వుంటుంది. వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు లేకపోవటంలో పోషకాహార లోపంగా గుర్తించవచ్చు. అధిక పోషణ వల్ల స్థూలకాయం, అత్యల్ప పోషణ వలన పోషకాహారం లోపం వంటి సమస్యలు సంభవిస్తాయి.

ఉపాధ్యాయుడు విద్యార్థులతో సానుకూల ధృక్పథం పెంచుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు గురించిన అవగాహన, విజ్ఞానం పెంచుకోవడానికి మంచి ఆరోగ్యం పొందడానికి కావలసిన సూచనలు, సలహాలు యివ్వాలి. పిల్లలకు పోషకాహార అవసరాల గురించి స్థానికంగా దొరికే ఆహారపు వనరులను వాటి ప్రాముఖ్యతను ఆరోగ్యం పెంచుకోవడానికి దోహదపడే అంశాల గురించి నిపుణలచే తెలియపరచాలి. విద్యార్థులకు సంతులిత ఆహారం గురించి వివరించాలి. అంతే కాకుండా రక్తహీణతకు గల కారణాలు, నిరోధక మార్గాలు వంటి అంశాలపై మంచి అవగాహణ కల్పించాలి. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ రకమైన ఆహార పదార్థాలు తింటే ఎటువంటి పోషకాలు అందుతాయో తెలియజేయాలి.

<table>
<tr><th>ఆహార పదార్థాలు</th><th>ఆహారవిభాగాలు</th></tr>
<tr><td>1. ధాన్యాలు (గోదుమ, జొన్న, మొక్కజొన్న, చిరుధాన్యాలు, రాగి), దుంపలు, అరటిపండ్లు, చిలగడ దుంపలు, బంగాళ దుంపలు మొదలైనవి.</td><td>పిండి పదార్థాలు, క్రొవ్వులు మరియు శక్తినిచ్చే ఆహార పదార్థాలు</td></tr>
<tr><td>2. నూనెలు, క్రొవ్వులు, తీపి పదార్థాలు.</td><td rowspan="6">శరీర నిర్మాణానకి ఉపయోగపడే ఆహారాలు – మాంస కృత్తులు</td></tr>
<tr><td>3. పప్పు ధాన్యాలు, (చిక్కుడు బఠాణి, అలచంద, రాజమ.)</td></tr>
<tr><td>4. గింజలు, పప్పులు (బాదం, జీడి, పిస్తా పప్పులు, వాల్‌నట్స్ మొదలైనవి)</td></tr>
<tr><td>5. పాల ఉత్పత్తులుః</td></tr>
<tr><td>6. మాంసం, చేపలు.</td></tr>
<tr><td>7. గ్రుడ్లు</td></tr>
<tr><td>8. ఆకుపచ్చ రంగు ఆకు కూరలు</td><td rowspan="3">రక్షణనిచ్చే ఆహార పదార్థాలు, విటమిన్లు మరియు ఖనిజ లవణాలు</td></tr>
<tr><td>9. విటమిన్ – ఎ అధికాంగా కలిగిన పండ్లు, కూరగాయలు</td></tr>
<tr><td>10. ఇతర కూరగాయలు, ఇతర పండ్లు</td></tr>
</table>

1 నుండి 10వ తరగతి చదువుచున్న ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రత్యేక శిక్షణా కేంద్రాలు, అంగన్‌వాడీలు, మదర్సాలు, మక్తాబ్‌లు మరియు సమగ్ర శిక్షకు అనుసంధానంగా వున్న అన్ని పాఠశాలలు, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం జాతీయ కార్యక్రమము ద్వారా ప్రభుత్వ, సమగ్ర శిక్ష నిధులతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు.

ఆహారం మన శరీరంలో ఎన్నో ముఖ్యమైన విధులను నిర్వర్తిస్తున్నాయి. వివిధ పనులు చేయడానికి తగిన శక్తిని యిస్తుంది. కండరాలను నిర్మించడానికి, రక్షణ వ్యవస్తను పటిష్టం చేయడానికి, వివిధ వ్యాధులను ఎదుర్కొనడానికి, శక్తి నిలువలు చేయడానికి ఆహారం ఎంతో అవసరం. వివిధ పద్దతులలో ప్రోసెస్ చేసిన దూర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకున్న ఆహార పదార్ధాలలో మంచి పౌష్టికత, పరిశుభ్రత ఉంటాయని కొందరు భావిస్తారు, నిజానికి మన ప్రాంతాలలో సహజంగా లభించేవి మన ఇళ్లలో తయారు చేసినవి. వండినవి చాలా శ్రేష్టమైనవి.

శక్తినిచ్చే ఆహార పదార్ధాలైన చపాతి, అన్నం, రొట్టె, రక్షణ కల్పించే ఆహార పదార్ధాలైన కూరగాయలు, పండ్లు, ఆకు కూరలు శరీరాన్ని పటిష్టంచేసే నిర్మాణానికి ఉపయోగపడే పాలు, పన్నీరు, పెరుగు, జున్ను, మాంసం, చేపలు, తగిన పరిమాణంలో వున్న సంతులిత ఆహారం ప్రతీ రోజూ భోజనంలో వుండేలా చూసుకోవాలి. అలాగే నూనెలు, క్రొవ్వు పదార్ధాలు చాలా తక్కువ మోతాదులో వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. మన పరిసర ప్రాంతాలలో సహజంగా లభించే బలవర్ధకమైన ఆహార పదార్ధాలు మరియు ఆయా ఋతువులలో లభించే ఆహారాలు మన శరీరానికి కావసిన పోషకాలను, శక్తిని ఆరోగ్యాన్ని అందిస్తాయి. పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో "జవహర్ బాల ఆరోగ్య రక్ష" అనే పేరుతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే ప్రారంభించబడింది. ఈ కార్యక్రమములో విద్యా, వైద్య శాఖలు సంయుక్తముగా నిర్వహించినవి. ఇందు ప్రాథమిక వైద్యాధికారి మరియు వారి సిబ్బంది ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలను సందర్శించి 1 నుండి 10 తరగతుల విద్యార్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్ధులకు చికిత్స అందించడం జరుగుతుంది.

గిరిజన సంక్షేమ పాఠశాల యందు తోటి విద్యార్ధులలో, తమ కుటుంబ సభ్యులలో మరియు సమాజములో విద్యా, పోషణ, ఆరోగ్య విషయాలు మరియు వారిలో చైతన్యం తీసుకుని రావడానికి ఒక "బేటిక్లబ్" అనే పేరుతో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించడానికి నెలసరి శుభ్రత మరియు కిషోర బాలికలలో చైతన్యం చేసే కార్యక్రమాలు చేపట్టాలి. నెలసరి అయిన వెంటనే స్నానం చేయడం వంటి వాటి గురించి అవగాహణ కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన విద్యార్ధుల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసి వారిని శారీరకంగా, మానశికంగా, ఆరోగ్యంగా వుండే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వారికి ప్రత్యేకమైన హాస్టలు సదుపాయం, మంచి పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుంది.

ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలల యందు ఈ క్రింది పట్టికలో ఉన్న మెనూ అమలు చేయడం జరుగుతుంది.

| వారము | ఉదయం అల్పాహారం | | ఉదయం స్నేక్స్ | మధ్యాహ్నం భోజనం | సాయంత్రం స్నాక్స్ | రాత్రి భోజనం | రాత్రి స్నాక్స్ |
|---|---|---|---|---|---|---|---|
| ఆది వారం | పాలు | పూరి+బంగాళదుంప కుర్మ+ ఉడికించిన గ్రుడ్డు | మల్టీ మిలెట్ చిక్కి | చికెన్ బిర్యాని + గోంగూర చట్నీ | సేమియా పాయసం | అన్నం + సాంబారు + క్యారెట్ + మజ్జిగ | అరటి పండు |
| సోమ వారం | ,, | చింతపండు పులిహోరా + వేరుశనగ పిండి పొడరు + ఉడికించిన గ్రుడ్డు | ,, | అన్నం + గోంగూర పప్పు + వెజ్ కర్రి + పెరుగు | ఉడికించిన గుగ్గిళ్లు | అన్నం + క్యాబేజీ + మజ్జిగ | జామకాయ |
| మంగళ వారం | ,, | ఇడ్లీ + వేరుశనగ గుళ్ల చట్నీ + ఉడికించిన గ్రుడ్డు | ,, | అన్నం + పాలకూర పప్పు + వెజ్ కర్రి + పెరుగు | రాగి లడ్డూ | బజారా రైస్ + చికెన్ కర్రి + రైతా + గోంగూర చట్నీ | అరటి పండు |
| బుధ వారం | ,, | జీరా అన్నం +కూరగాయ కూర + ఉడికించిన గ్రుడ్డు | ,, | అన్నం + వంకాయ కూర + మెంతు కూర పప్పు + పెరుగు | ఉడికించిన బొబ్బర్లు | అన్నం + బండకాయ + సాంబారు + మజ్జిగ | జామ కాయ |
| గురు వారం | ,, | బన్సీ రవ్వ ఉప్మా + వేరు శనగ పప్పు చట్నీ + ఉడికించిన గ్రుడ్డు | ,, | అన్నం + పాలకూర పప్పు + వెజ్ కర్రి + పెరుగు | మెరమొరాలు మిక్చర్ | అన్నం + గుత్తు వంకాయ + మజ్జిగ | అరటి పండు |
| శుక్ర వారం | ,, | పొంగల్ + వేరుశనగ చట్నీ + ఉడికించిన గ్రుడ్డు | ,, | అన్నం + మెంతుకూర పప్పు + బంగాళదుంప కూర + పెరుగు | ఉడికించిన శనగలు | అన్నం + చిక్కుడు + సాంబారు + మజ్జిగ | జామ కాయ |
| శని వారం | ,, | ఇడ్లీ + వేరుశనగ గుళ్ల చట్నీ | ,, | అన్నం + పాలకూర పప్పు + క్యాబేజీ కూర + పెరుగు | రవ్వ కేసరి | అన్నం + దొండ కూర + సాంబారు + మజ్జిగ | అరటి పండు |

పైనున్న పట్టికలో ఉన్న మెనూ ప్రతి గిరిజన ఆశ్రమ పాఠశాల, రెసిడెన్షియల్ పాఠశాల, EMRS పాఠశాలలలో అమలు చేయటం జరుగుతుంది. దీని వలన పిల్లలు మంచి ఆహారం తీసుకో గలుతున్నారు. అందువల్ల ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారు. మంచి మెను పెట్టడం వలన పిల్లలు పాఠశాలకు రావడానికి సుముఖత చూపుతున్నారు. విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు అవటం తగ్గింది. మంచి పౌష్టికాహారం వలన అనారోగ్య సమస్యలు తగ్గుతున్నాయి. విద్యార్థులో రక్త హీనతతో బాధపడు తుంటారు. ప్రస్తుతం ఉన్న మెనూ వలన ఆ సమస్య తగ్గింది.

ఆరోగ్యమే మహా భాగ్యం. పాఠశాలలో చేరిన విద్యార్థుల ఆరోగ్యం పాఠశాల సంబంధిత అధికారులకు, సిబ్బందిదే బాధ్యత. ఈ ప్రయత్నంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, మండల జిల్లా అధికారులు, వైద్యాధికారులు అందరూ పరస్పరం చర్చించుకొన సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని అమలు చేయాలి. ఈ కార్యక్రమములో

విద్యార్థులలో చురుకుగా పాల్గొనేటుట్లు చేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులను భాగ్యస్వాములుగా చేసి వారి ఫలితాలు ఎప్పటికప్పుడు సమీక్షించాలి.

ప్రభుత్వ గిరిజన పాఠశాల యందు పిల్లల యొక్క ఆరోగ్య సంరక్షణ కొరకు ప్రత్యేకంగా ప్రతీ పాఠశాలకు ఒక ఎ.ఎన్.ఎం. ను నియమించడం జరుగుతుంది. ప్రతీ పాఠశాల దగ్గరున్న పి.హెచ్.సి. కి అనుసంధానం చేయడం జరిగింది. పి.హెచ్.సి. కి చెందిన మెడికల్ ఆఫీసరు ప్రతి నెల మొదటి వారములో పాఠశాలకు విచ్చేసి వారికి మెడికల్ క్యాంపు నిర్వహించి అన్నిరకాల పరీక్షలు చేయడం జరుగుతుంది. ఏమైన సమస్యలు వుంటే వారికి మందులు యిచ్చి ట్రీట్‌మెంటు చేయడం జరుగుతుంది. కొన్ని అత్యవసర పరిస్థితులలో జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయడం జరుగుతుంది. ప్రత్యేకంగా గిరిజన విద్యార్థులు సికెల్‌సెల్ ఎనిమియా తో ఎక్కువ మంది బాధపడుతుంటారు. వారికి ప్రత్యేకంగా ఆహారం ఏర్పాటు చేస్తారు. ప్రతి నెల, వారికి హెచ్.బి. పరీక్షలు నిర్వహిస్తారు. హెచ్.బి. శాతం తక్కువగా వున్న విద్యార్థులకు ఐరన్ టాబ్‌లెట్స్ ప్రతి గురువారం, మల్టీ మిల్లెట్ చిక్కీలు ప్రతీ రోజు ప్రత్యేకంగా వారికి అందించడం జరుగుతుంది. ఈ విధంగా పిల్లల యొక్క ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించటం జరుగుతుంది.

పాఠశాల విద్యలో ముఖ్యమైన సమస్యలలో పిల్లలు సక్రమముగా హాజరు కాకపోవడం ఒకటి, సక్రమముగా హాజరైనప్పుడే నాణ్యమైన విద్యను పొందుతారు. సుమారు 30 శాతం పిల్లలు బడికి హాజరు కాలేకపోతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. వీరిలో ఎక్కువ మంది అనారోగ్య సమస్యవల్లే హాజరు కాలేక పోతున్నారు. డైయేరియా, మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ, టైఫాయిడ్, రక్తహీనత వంటివి ఆయా కాలాలలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడము వల్ల వచ్చే వ్యాధులు. ఇవి వ్యాపించే సమయంలో గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలో విద్యార్థులు సుమారు సగం మంది హాజరు కావడం లేదు. తల్లిదండ్రులపైన, ఉపాధ్యాయులపైన పిల్లలకు వచ్చే వ్యాధులు వాటి కారణాల గురించి నివారణ – చికిత్స తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తే సమస్యను అధిగమించవచ్చు. ఈ అంశాలలో పరిగణలోనికి తీసుకునే ఉపాధ్యాయులకు పిల్లలలో కలిగే వ్యాధులు, నివారణ కలిగించే పద్ధతుల గురించి అవగాహన కలిగించాలి. పిల్లలను ఈ వ్యాధుల నుండి కాపాడడానికి సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో ఇప్పించాలి.

విద్యార్థుల ఆరోగ్యం బాగా వుంటే విద్యార్థుల అభ్యాసనం కూడా మెరుగ్గా వుంటుంది. భోదనాభ్యాసన ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటారు. ఆరోగ్యంగా వుంటారు. ఇందుకోసం విద్యార్థుల ఆరోగ్యంగా ఉండటానికి సమతుల్య, పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. పిల్లలు ఆహారాన్ని పొందుతున్నా గాని పౌష్టికాహారం లోపం వల్ల రోగాల భారీన పడుతున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పౌష్టికాహారం పటట్ల సరైన అవగాహన ఉన్నట్లైతే ఈ సమస్యను అధిగమించవచ్చు. ఆహారం, ఆరోగ్యం మధ్య గల సంబంధాన్ని తెలిపే శాస్త్రాన్ని పోషకాహారంగా నిర్వచించవచ్చు. పిండి పదార్థాలు, మాంసకృత్తులు, క్రొవ్వులు,

విటమిన్లు, ఖనిజ లవణాలు వంటి నిర్ధిష్ట ఆహార పదార్థాలను పోషకాలు అంటారు. మంచి పౌష్టికాహారం అనేది చక్కటి పెరుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగపడుతుంది.

**సమతుల్య ఆహారం :** అవసరమైన పోషకాలు అన్నీ సరైన పాళ్లలో కలిగి వుండే ఆహారాన్ని సమతుల్య ఆహారం అంటారు. అంటే పిండి పదార్థాలు, క్రొవ్వులు, మాంస కృత్తులు, ఖనిజ లవణాలు, విటమినులు సరిపడినంతగా వుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, జీవ క్రియలు జరుపుకోవడానికి సాధారణ ఆరోగ్యాన్ని కలిగి వుండటానికి తోడ్పడటం తో పాటు స్వ ల్ప కాలిక పోషక లోపాలలో పూరించేవిగా ఉండేదే సమతుల ఆహారం.

పాఠశాల పిల్లలకు జరిగే ఆరోగ్య పరీక్షలలో తీవ్రమైన వ్యాధులలో ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తల గురించి ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి చేత చికిత్స చేయించాలి. లేదా తదుపరి చేయవలసిన చికిత్స సలహాలను అమలు పరచాలి. వైద్యాధికారి తమ పరిధిలోనికి రాని అతి తీవ్రమైన వ్యాధుల చికిత్స కోసం సంబంధిత వైద్య నిపుణుల వద్దకు రిఫరల్ కార్డుతో పంపాలి. ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యార్థి ఆరోగ్య కార్డును, రిఫరలల్ కార్డును నింపాలి. విద్యార్థుల ఆరోగ్య స్థితిని, ఎక్కడకు తీసుకొని వెళ్లవలసిందిగా తల్లిదండ్రులతో చర్చించి రిఫరల్ ఆవస్యకతను వారికి తెలిపి వారు తగు చర్యలు తీసుకొనేటట్లు చూడాలి. 15 లేక 20 రోజుల తర్వాత ఆరోగ్య కార్యకర్త పాఠశాలను లేక గృహాన్ని సందర్శించి తల్లిదండ్రులు విద్యార్థిని వైద్య నిపుణుని వద్దకు తీసుకొని వెళ్లినదీ, లేనిదీ మరియు నిపుణుడు నిర్ధారణ చేసిన చికిత్సల గురించి తెలుసుకొని తగు సలహాలు ఇవ్వాలి.

జాతీయ విద్యా ప్రణాళిక (**NCF - 2005**) పాఠశాల ఆరోగ్య కార్యక్రమాల అమలులో కొన్ని పరిమితులు పరిగణలోనికి తీసుకొని జీవ సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ సంబంధాలతో ప్రభావం చెందుతున్నట్లుగా పేర్కొంది. విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధికి ఆరోగ్యం ఎంతో కీలకం. మన దేశంలో పూర్వ ప్రాథమిక స్థాయి నుండి మాధ్యమిక స్థాయి వరకు పిల్లలు ఎదుర్కొనే ప్రధానమైన సమస్యలు పౌష్టికాహార లోపం మరియు అంటు వ్యాధులు. అన్ని స్థాయిల పాఠశాల విద్యలోను, ముఖ్యంగా అనగారిన సామాజిక వర్గాలు మరియు బాలికలను దృష్టిలో వుంచుకొని ఈ సమస్యలను పరిష్కరించు కోవలసి ఉన్నది. మధ్యాహ్న భోజన పథకం మరియు వైద్య శిబిరాలను విద్యా ప్రణాళికలో భాగంగా చేర్చాలని ప్రభుత్వంవారు ప్రతిపాధించారు.

హెల్త్ : అన్ని వయస్సుల వారికి కూడా ఆరోగ్యమనేది ఒక ముఖ్య లక్ష్యం. కనుక పిల్లల ఆరోగ్యం మరియు శ్రేయస్సులపై మనమిప్పుడు పెట్టే పెట్టుబడి చాలా రకాలుగా భవిష్యత్తులో లాభాలు కల్గిస్తాయి. పిల్లల యొక్క శారీరక, మానసిక, ఆరోగ్యం మరియు శ్రేయస్సుకి పునాధి వేసేందుకు ప్రారంభ సంవత్సరాలు ముఖ్యమైనవి. ఇవి ప్రస్తుతం బాల్యంలో, భవిష్యత్తులో, కౌమార దశలోనే కాక వచ్చే తరం యొక్క ఆరోగ్యానికి కూడా ప్రభావితం చేస్తాయి. భవిష్యత్తులో వారు ఎదుర్కొనే అనారోగ్యాలు, రోగాల నుండి వారిని వారు

రక్షించుకోవడానికి తోడ్పడుతుంది. భారత దేశంలో ఆరోగ్యం, శ్రేయస్సు అన్ని వయస్సుల వారికి అందించి SDG (Sustainable Development Goals) లక్ష్యంను చేరాలంటే జనాభాకు ప్రస్తుతమున్న ఉన్ని ప్రత్యేక అవసరాలు తీర్చేలా తగినంత అభివృద్ధి చేయాలి. ఇప్పుడు భారత దేశం పెట్టే పెట్టుబడులన్ని తక్షణ ఆరోగ్య లక్ష్యం మేరకే కాకుండా దేశ జనాభా యొక్క సాంఘిక, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంలో కూడా భాగం అవుతుంది.

ప్రభుత్వం చేపట్టే అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో బాలల ఆరోగ్యం మరియు శ్రేయస్సు కొరకు ఖర్చు పెట్టడం ఒక ప్రధానాంశం. జాతీయ కుటుంబ సర్వే నుండి సేకరించిన దత్తాంశాన్ని పోల్చినపుడు 5 సం.లోపు శిశువులకు యెదగలేని తనం 48 శాతం నుండి 38 శాతానికి మరియు తక్కువ బరువు 43 శాతం నుండి 36 శాతం వరకు తగ్గిన విషయం గమనించబడినది. పాఠశాలకు వెళ్లే పిల్లలు చాలా మంది పౌష్టికాహార లోపంతో ఉంటున్నారని నివేదికలు తెలుపుతున్నాయి. ఈ పిల్లలకి ఇన్‌పెక్షన్స్ భారీన పడే ప్రమాదంతో పాటు వ్యాధి పోషకాహార లోపాల విషయంలోకి నెట్టబడే అవకాశం ఉంది. దీనివలన వారి అభ్యాసనం ప్రభావితం చెంది క్రమేన వ్యక్తిగతంగా తమ కుటుంబ పరంగా ఒక రకంగా మొత్తం దేశంలో విపరీత పరిణామాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి.

**ఎడ్యుకేషన్** : విద్య అనే పదం ఒక వజ్రం లాంటిది. వజ్రం వివిధ కోణాల నుండి చూచినపుడు వివిధ రంగులలో కనిపిస్తుంది, మనిషిని స్వావలంభకుడిగా, నిస్వార్థిగా తయారు చేయునదే విద్య. మనిషిని శీలవంతుడిగాను, సమాజానికి ఉపయోగపడే వాడిగాను తీర్చిదిద్దునదే విద్య. మనిషిలోని అత్యున్నత శారీరక, మానశిక, ఆధ్యాత్మిక శక్తులను బహిర్గతం చేయడమే విద్య.

పరిణతి గల వ్యక్తి, అపరిణతి గల వ్యక్తిపై ఉద్దేశ్య పూర్వకంగా క్రమబద్ధంగా సమాజ అవసరాలను బట్టి శారీరక, మానశిక, సౌందర్య, సామాజిక, ఆధ్యాత్మిక శక్తుల సమ్మేళానాభివృద్ధి కోసం అంతిమ లక్ష్యంగా చదువరిని అతని సృష్టికర్తతో లీనం చేసేవైపు మళ్లించడం కోసం శిక్షణా, క్రమ శిక్షణా ద్వారా చేయు ప్రభావమే విద్య.

స్వామి వివేకనంద అభిప్రాయంలో "మానవున్ని తయారు చేయడమే విద్య". విద్య ద్వారా శీలం ఏర్పడుతుంది. మానసిక శక్తి పెరుగుతుంది. బుద్ధి విస్తరించబడుతుంది. ఆ విధంగా వ్యక్తి తన కాళ్లమీద తాను నిలబడగలడు. ఈ విధంగా ఆచరణలో జీవితమే విద్య. విలువలు, నీతులు, అభిరుచులు, నైపుణ్యాలు, వైఖరులు ఇవన్నీ దానిలో చేరియుంటాయి. మానవ మూర్తిమత్వ సంపూర్ణాభివృద్ధికి తోడ్పడే ఈ లక్షణాలను వ్యక్తులలో అలవర్చడమే విద్య.

పాఠశాల విద్య కొన్ని లక్ష్యాల ఆధారంగా విద్యా ప్రణాళిక రూపాందించుకొని క్రమబద్ధంగా వివిధ యాజమాన్యాల క్రింద నిర్వహణ జరుగతున్నది. కొన్ని నియమ నిబంధనల ప్రకారం పూర్తి విద్యార్జన కాలము ఒక పద్ధతిలో విద్యార్ధులు చదువుకుంటారు. పాఠశాల విద్య సమాజం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని, విజ్ఞానాన్ని, విలువలు మరియు నైపుణ్యాలను ఒక తరం నుండి మరొక తరానికి ఉద్దేశ్య

పూర్వకంగా సంక్రమింపచేయడానికి తోడ్పడుతుంది. వ్యక్తి మానసిక, శారీరక, నైతిక సామర్థ్యాన్ని ప్రభావితం చేసే ఏ చర్యనైనా లేదా అనుభవానైనా విద్య అని పిలువవచ్చు. విద్య జీవితాంతపు ప్రక్రియ.

స్కూలింగ్‌లో అసెంబ్లీ కార్యక్రమాలు వివిధ రకాల విద్యా విషయక, సాంస్కృతిక ఆటలు, క్రీడల, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., ఎన్.జి.సి. జాతీయ పండుగలు, ర్యాలీలు, వినోద కార్యక్రమాలు, ప్రాజెక్టు కృత్యాలు మొదలగునవి నిర్వహించబడతాయి. సాధారణంగా వీటిలో చురుకుగా పాల్గొన్నవారు మంచి పౌరులుగా, నాయకులుగా రానించడం జరుగుతుంది. వ్యక్త సమగ్రాభివృద్ధికి ఒక ప్రత్యేకమైన బాధ్యత, పాత్ర నిర్వహించాలి. ఒక దేశ భవిష్యత్ తరగతి గదిలోనే నిర్మించబడుతుంది అన్నది అక్షరాలా వాస్తవము.

ఆశ్రమ విద్య అనే ఆలోచనను సాకారం చేయడానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుంటుంది. ఆ అవకాశాలను వినియోగించుకొని అందరూ విద్యావంతులైన జ్ఞాన సమాజాన్ని నిర్మించడం జరగాలి. మన సామాజిక, రాజకీయ ఆదర్శాలు మిగతా ప్రపంచ దేశాలకు స్ఫూర్తినిచ్చేవిగా వున్నాయి. అయితే ఆ ఆదర్శాలను ఆచరణలోకి తేవడంలో ఇంకా కొన్ని అడ్డంకులను అధిగమించవలసి ఉంది. ప్రతీ వ్యక్తి సమాన గుర్తింపు, సమాన అవకాశాలు, హక్కులు, గౌరవము లభించాలని కోరుకుంటారు. సమాన విద్యావకాశాల సాధన కొరకు రాజకీయ పక్షాలు ప్రభుత్వం సామాజిక మార్పును విద్య ద్వారానే సాకారం చేయగలుతుంది.

### భారతదేశంలో విద్య – స్వాతంత్ర్యం పూర్వంః

- చార్లెస్ గ్రాంటు 1913.
- చార్టర్ చట్ట 1833.
- భారతీయ విద్య మెకాలే మినిట్స్.
- ఉడ్ తాఖీదు 1954.
- హంటర్ కమీషన్ 1882.
- హార్టాంగ్ కమీషన్ 1929.
- సార్జంట్ కమిటి 1944.

### భారతీయ విద్యా విధనం – స్వాతంత్ర్యానంత పరిణామాలుః

1. విశ్వ విద్యాలయ కమీషన్ / రాధాకృష్ణన్ కమీషన్ (1948 – 49)
2. మాధ్యమిక విద్యా కమీషన్ / మొదలియర్ కమీషన్ (1952–53)
3. విద్యా కమీషన్ / కొఠారి కమీషన్ (1964–66ఐ
4. జాతీయ విద్యా విధానం 1968.

5. ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటి 1977.
6. జాతీయ విద్యా విధానం 1986.
7. జాతీయ విద్యా విధానం / కస్తూరి రంగన్ కమీషన్ 2020.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉన్న విద్యార్థులలో చదువుతోపాటు అనేక కార్యక్రమాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. గిరిజన ప్రాంతాలలో రోడ్డు రవాణా సౌకర్యాలు తక్కువగా వుంటాయి. కావున పిల్లలను 3వ తరగతి నుండి ఆశ్రమ పాఠశాలలలో చేర్పించడం జరుగుతుంది. మంచి ఆహారం ఆరోగ్య విషాయాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. గిరిజన పిల్లల కోసం ప్రత్యేకమైన హాస్టలు సదుపాయం కల్పించడం జరుగుతుంది. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఇఎంఆర్ఎస్ లు, టెక్ట్స్‌బుక్‌లో వున్న విషయాలతోపాటు వారికి పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి పోటీ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. 5వ తరగతి నుండి నవోదయ లాంటి పోటీ పరీక్షలకి శిక్షణ ఇవ్వడం వల్ల వారికి చిన్నతనం నుండే పోటీ తత్వం అలవడుతుంది. 10వ తరగతికి వచ్చేటప్పటికి పోలీసెట్ పరీక్షకు ప్రిపేర్ చేయించాలి. ప్రతీ పాఠశాలలో ప్రత్యేకమైన లైబ్రరీ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతీ రోజూ పిల్లలలో పఠణ సామర్ధ్యం పెంపొంధించడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది.

పిల్లలలో ప్రేరణ కలిగించడానికి సమాజంలో ఉన్నత పదవులలో ఉన్న వ్యక్తులచే ఉపన్యాసాలు ఇప్పించాలి. అంతే కాకుండా భవిష్యత్‌కు సంబంధించిన ఒక వృత్తిని ఎన్నుకోవడానికి కావలసిన అవకాశాలు విద్యార్దులకు తెలియజేయాలి. ఏ కోర్సు నేర్చుకోవడం వల్ల ఎలాంటి ఉపయోగాలున్నాయో విద్యార్థులకు తెలియజేయాలి.

## డి) కౌన్సలింగ్ అండ్ మెంటల్ హెల్త్ సపోర్ట్ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్:

కౌన్సిలింగ్ అనేది వ్యక్తి తన జీవితానికి ప్రభావితం చేసే విషయాల గురించి అవగాహన చేసుకొని తగు నిర్ణయాలద్వారా వాటిని పరిష్కరించుకొనే ప్రక్రియ. ఇక్కడ క్లయింట్ కౌన్సిలర్‌తో మాట్లాటం ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకుంటాడు. కౌన్సిలింగు ద్వారా సమస్యలను పరిష్కరించడమే కాకుండా క్లయింట్ తన ప్రవర్తనను, గుణాన్ని తమ విలువలను కూడా మెరుగు పరచుకోవచ్చు. కౌన్షిలింగ్ సాధారణంగా క్లయింట్స్, కౌన్షిలర్ ఎదురెదురుగా కూర్చొనే విశ్వాసనీయ సమావేశాలలో జరుగుతుంది.

కౌన్సిలింగ్ అనేది సాధారణ వ్యక్తుల సమస్యలను తీర్చే గతిశిలకమైన ప్రక్రియ. ఇందులో క్లయింటు ఏ విషయాన్ని దాచడం జరగదు. అలగే కౌన్సిలర్ తన క్లయింటుకు సంబంధించిన సన్ని వేశాలను గుప్తంగా వుంచుతారు. ఈ కౌన్సిలింగులో క్లయింట్ తాను ఒక సమస్యాత్మక వ్యక్తి వ్యాధి గ్రస్తుడు లేదా వ్యాధి నిర్ధారణ

కావలసిన వాడు కాదని అందరిలాగే సాధారణ వ్యక్తిననే నమ్మకం కౌన్సిలర్ క్లయింట్‌లో కలిగించవలసి ఉంటుంది.

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాల, EMR పాఠశాలలో ఉన్న పిల్లలు అనేక సమస్యలతో బాధపడుతూ వుంటారు. చదువులో వెనుకపాటి తనం, గృహ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, మానసిక, ఆర్థిక సమస్యలతో ఉంటారు. ఉపాధ్యాయులు ప్రేమతో వారి యొక్క సమస్యలు తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ యిస్తూ వుంటారు. కొంతమంది విద్యార్థులు సమస్యల వలన ఒంటరిగా వుంటూ ఎవ్వరితోనూ కలవరు. మానసికంగ అనారోగ్యంగ వుంటారు. ఉపాధ్యాయుడు పిల్లలతో ఒక ఫ్రెండ్, సైకాలజిస్ట్, ఫిలాసఫర్, గైడ్‌గా వున్నట్లైతే వారి యొక్క సమస్యలను ఫ్రీగా చెప్పగలుగుతాడు. ప్రతి సమస్యకు పరిష్కారం వుంటుంది. ఉపాధ్యాయుడు వారిని మానసికంగా, ధృడంగా ఉంచడానికి మంచి మంచి విలువలతో కూడిన కథలు, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు, గొప్ప నాయకుల చరిత్రలు, అల్లూరి సీతారామ రాజు వంటి త్యాగ మూర్తి, గిరిజన పోరాట యోధుల యొక్క జీవిత చరిత్రలు గురించి తెలియజేయడం ద్వారా వారి యొక్క ప్రవర్తనలో మార్పులు తీసుకొని రావచ్చు.

మార్పు ప్రకృతి ధర్మము అనగా మార్పు సహజము. మార్పులు అర్థం చేసుకోకపోతే అది సమస్యగా మారుతుంది. ఈ సమస్యలు మానసిక, శారీరకపరమైన రుగ్మతలకు దారితీస్తాయి. ఆధునిక మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు రాబోయే కాలంలో శారీరక రోగాలుండవు. కేవలం మానసిక రోగాలే వుంటాయి. అనగా మానసిక రుగ్మతలు శారీరక రోగాలకు దారితీస్తాయని, దాని ఫలితంగా ఈ రోజు పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు ఎన్నో మానసిక సమస్యలకు గురవుతున్నారు.

పిల్లలు, పెద్దలు అందరూ సంఘర్షణలు, కుంఠనాలు, ఒత్తిడి, ఆందోళన, విషమయోజనం లాంటి మానసిక సమస్యలకు గురై ఎన్నో రకాల మానసిక ఋగ్మతలకు లోనౌతున్నారు. మార్పును అర్థం చేసుకొని తమ సామర్థ్యాలను సరైన విధంగా అర్థం చేసుకొని, తమ సామర్థ్యాలను సరైన రీతిగా వినియోగించుకొని సరైన నిర్ణయాలు సకాలంలో తీసుకొని సమాజంలో జీవించే నైపుణ్యాలను, నిజ జీవితంలో సమస్యలను, ఒడిదుడుకులను యెదుర్కొని స్వతంత్రంగా వాటిని పరిష్కరించుకోగల సామర్థ్యాన్ని పిల్లలకు అంది యివ్వాలి. వ్యక్తిగత, సామాజిక అభివృద్ధిలో సమగ్ర మూర్తిమత్వాన్ని సంపూర్ణ ఆరోగ్యం కలిగి తన జీవితాన్ని తనతోపాటు తన చుట్టూ వున్న ఆరోగ్యాలను పరిరక్షించడానికి అవసరమైన నైపుణ్యాలను అందివ్వాలి.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉన్న పిల్లలు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు వసతి గృహాలలో వుండుట వలన తల్లిదండ్రులకు దూరంగా వుంటారు. గిరిజన ప్రాంతాలలో వున్నవారికి పాఠశాలలు అంత ఎక్కువగా అందుబాటులో లేక పోవడం వలన తల్లిదండ్రులు అనేక రకాల వ్యవసాయ పనులలో నిమగ్నమగుట వలన పిల్లలను వసతి గృహాలలో చేర్పిస్తారు. దీని వలన పిల్లలు తల్లిదండ్రులపై బెంగపెట్టుకొని మానసిక అనారోగ్యానికి గురవుతుంటారు. ఎక్కువ మంది పిల్లల యొక్క పేరెంట్స్ మత్తు

పదార్ధాలకు అలవాటు పడుట వలన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించలేరు. విద్యార్ధులకు ఇంటి వాతావరణం అనుకూలంగా వుండదు. అది పిల్లల యొక్క జీవన విధానంపై ప్రభావం చూపుతుంది. పేరెంట్సు పిల్లల యొక్క ఆరోగ్యం మరియు ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపించరు. దీని వలన రక్త హీణత, సికెల్‌సెల్ ఎనిమియా, హెచ్.బి శాతం తక్కువగా వుండటం జరుగుతుంది. ఆరోగ్యం సరిగ్గా వుండక పోవడం వలన కూడా మానసిక అనారోగ్యానికి గురవుతున్నారు.

గిరిజన ప్రాంతాలలో వున్న పిల్లలు దోమలు కుట్టడం వలన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ భారీన పడుతున్నారు. పిల్లలు మానసిక ఆరోగ్యం కలిగి వుండాలంటే ప్రత్యేక అధికారులు, పాఠశాల ప్రధాపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి యొక్క మానసిక అభివృద్ధికి కృషి చేయాలి. పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా వుంటారు.

పిల్లలు మానసికంగా, ఆరోగ్యంగా వుండటానికి క్రీడలు, యోగా, వ్యాయామము బాగా ఉపయోగ పడతాయి. డ్రాయింగు, పెయింటింగు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., సహపాఠ్య కార్యక్రమాలలో పిల్లలను భాగస్వాములను చేయడం ద్వారా మానసికంగా, ఆరోగ్యంగా వుంటారు.

పిల్లలు ముఖ్యంగా ప్రాథమిక తరగతులు చదివే వయస్సులో వారు జీవించే, చదువుకునే, ఆడుకునే పరిసరాలవల్ల బాగా ప్రభావితులవుతారు. వారి జీవితం రూపొందే ఈ తొలి సంవత్సరాలలో వారి మానసిక వికాసానికి అవగాహన శక్తి, వారు పెరిగే వాతావరణము, పరిస్థితుల ప్రభావముపైన ఆధారపడి వారు రూపు దిద్దుకుంటారు.

పిల్లలలో సురక్షితమైన, పరిశుభ్రమైన అలవాట్లు ఉంటే క్రమ శిక్షణా భావం నెలకొంటుంది. పరిసరాలు మరింత పరిశుభ్రంగా ఉంటాయి. మెరుగైన ఆరోగ్యం, పిల్లల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడుతుంది. ఫలితంగా వారి శక్తి సామర్ధ్యాలు, విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. పాఠశాల లోపల చుట్టు ప్రక్కల శుభ్రంగా ఉండేటట్లు చూడాలి. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంటే పిల్లలు శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండటానికి దోహద పడుతుంది.

గిరిజన ఆశ్రమ పాఠశాలలలో పిల్లలు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉండటానికి ఆటలు బాగా ఉపయోగపడుతున్నాయి. ప్రతీ గిరిజన ఆశ్రమ పాఠశాలలో కిచెన్, గార్డెన్ యేర్పాటు చేయడం జరుగుతుంది. దీనివలన పిల్లలలో పనిపట్ల గౌరవం పెరుగుతుంది. అదే విధంగా ఎన్.సి.సి., స్కౌట్ అండ్ గైడెన్స్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. పిల్లలలో సర్వత ముఖాభివృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో సహపాఠ్య కార్యక్రమాలను పాఠశాలలలో నిర్వహించడం జరుగుతుంది. పిల్లలు ఆటలు ఆడటం ద్వారా శారీరక ధృ డత్వం ఉంటుంది.

తరగతి గదిలో పాఠ్యాంశాలతో పాటు గిరిజన ఆశ్రమ పాఠశాలలలో క్విజ్ పోటీలు, సైన్స్‌ఫెయిర్, మేథ్స ఫెయిర్, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తారు. యోగ ధ్యానమునకు సంబంధించిన అంశాల పట్ల అవగాహన కలిగించి వారి చేత చేయిస్తారు. దీని వలన పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు.

## ఇ) యాక్సెస్ టు టెక్నాలజీ :

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలలో ఉన్న పిల్లలలో సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే ఉద్దేశ్యంతో అనేక రకాలైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజులలో చాలా మంది సమాచారాన్ని త్వరగా కనుగొనడానికి ఇంటర్‌నెట్ వంటి క్రొత్త ప్రసార సాధనాలను ఉపయోగిస్తున్నారు. మీడియా ఎన్నో విషయాలపై అవగాహనను కలిపి నేర్చుకునే సౌలభ్యాన్ని ప్రపంచ విజ్ఞానాన్ని నేర్పే అవకాశాన్ని కలిగిస్తుంది. ప్రపంచ ప్రచార మాధ్యమం మరీ ముఖ్యంగా డిజిటల్ ప్రసారం మన ఊహలకు మించి విస్తరించినది. ఒకే ఒక క్లిక్ బటన్ నొక్కడం ద్వారా ఏ సమాచారమైనా పొందవచ్చు. కావలసిన సమాచారమే పొందడమే కాక అందుబాటులో ఉండవచ్చు. అదే సమయంలో సాంకేతికత పట్ల అప్రమత్తంగా ఉండటం కూడా అవసరం. విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక నైపుణ్యం వృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో గిరిజన ఆశ్రమ పాఠశాలలలో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. దీని వలన విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి కలుగుతుంది. విద్యార్థులందరూ ఆనందంగా అభ్యసన కార్యక్రమములో పాల్గొంటారు. విషయం సులభంగా అర్థమౌతుంది. 'వింటే మర్చిపోతాము –చూస్తే గుర్తుంచుకుంటాము' అనే చైనా సామెత ప్రకారం పిల్లలు డిజిటల్ క్లాస్‌లో చూస్తూ నేర్చుకుంటారు. అదే విధంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలలో 6 నుండి 10 వ తరగతి వరకు ప్రతీ తరగతి గదిలో ఐఎఫ్‌పి పేనల్ బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. దీన్ని ఉపయోగించడం ద్వారా ఉపాధ్యాయునికి శ్రమ తగ్గుతుంది. అనేక అంశాలను అనగా చారిత్రిక అంశాలు, ప్రయోగాలు, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు కళ్లకు కట్టినట్లు చూపించవచ్చు. ప్రతీ గిరిజన ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమికోన్నత పాఠశాలలలో స్మార్ట్ టివిలు ప్రభుత్వం వారు అందించడం జరిగింది.

ప్రతీ ప్రాథమికోన్నత పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ట్యాబ్‌లు యివ్వడం జరిగింది. ప్రతీ పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం ఉండాలి. దానికి సంబంధించి ఒక కంప్యూటర్ అసిస్టెంట్‌ని కూడా నియమించినట్లైతే పని శులభతరం అవుతుంది.

## IV. రిలేటెడ్ లిటరేచర్ః

1. జవహార్ బాల ఆరోగ్య రక్ష – రాజీవ్ విద్య విషన్, ఆంధ్ర ప్రదేశ్.
2. శిక్షణ ఉపయుక్త వనరులు – బడిపిల్లల ఆరోగ్య శ్రేయస్సు, తెలుకు అకాడమీ.
3. గిరిబాల ఆరోగ్య – విద్యా కార్యక్రమము, సమన్వయ కర్తల అవగాహన కరదీపిక, గిరిజన సంక్షేమ శాఖ, ఆంధ్ర ప్రదేశ్.
4. గిరిజన విద్యా కరదీపిక, తూర్పు గోదావరి జిల్లా.
5. మన బడి – మన భవిత, రాజీవ్ విద్యా మిషన్, ఆంధ్ర ప్రదేశ్.
6. మీ ఆరోగ్యం – మీచేతుల్లోనే, దేవేంద్ర వోరా, వాల్యూం – 1.
7. ఉచిత ఉపాధ్యాయులు – ఆదివాసీలు, ప్రొ॥ కంచె ఐలయ్య షెఫర్డ్.
8. సులభంగా కంప్యూటర్ల గురించి – ప్రాక్టికల్ కంప్యూటర్ శాస్త్రం, బై– శ్యాంబాబు.
9. సంపూర్ణ ఆరోగ్యానికి హెల్త్ ఫైల్, బై– జి.టి. ప్రభాకర్.
10. లీడర్‌షిప్ విజ్‌డమ్, బై– రాబిన్ శర్మ.
11. స్కూల్ లీడర్‌షిప్ ట్రైనింగ్ హేండ్‌బుక్, సమగ్ర శిక్ష (SIEMAT) .

12. Malhotra, R, Tribal Group in India, their problems and development, Vanajathi.
13. Manzoor Ahmad, Tribal Developmet through Co-operative, Co-operative Vol. XVII, No. 6.
14. Metry K.M., Budakattu Kulakasubugalu, Tribal Studies Centres, Kannada Universitycity, Hampi, Ballari.
15. Mitra Sevati, Growth Distribution and occupation pattern of Tribal population of India, Journal of the Indian Anthropological Society.

## V. మెథడాలజీ ఆఫ్ స్టడీః

Encouraging Girls' Education: Breaking Barriers and Promoting Equity in Tribal Areas.

- **Mixed-methods research:** Combine quantitative and qualitative methods to understand the barriers to girls' education in tribal areas and the impact of interventions aimed at promoting equity.
- **Ethnographic research:** Conduct in-depth ethonographic stuis of tribal communities to understand the cultural and social factors influencing girls' education.
- **Experimental research:** Design and implement experiments to evaluat the impact of specific interventions (e.g. scholarships, methhorship progams) on promoting girls' educatin intribal areas.

Sports and Arts and Empowerment: Encouraging Excellence Beyond Academics.

- **Mixed-methos research:** Combine quantitative and qualitative methods to understand the impact of sports and arts progrms on tribal students' empowerment and excellence.
- **Case study research:** Conduct in-depth case studies of successful sport sand arts programs for tribal students to understand their structure, functioning, and impact.
- **Particiatory action research:** Engage with triabal students and community members to co-design and implements sports and arts programs that promote empowerment and excellence.

Role Models from the Community: Inspiring Students through Aluminic and Mentorship arograms.

1. **Ruby Heamobrom, "Reelaiming the Reproductin of Adivasi Knolwedge:**

   **The Lens of an Adivasi Publisher"**
   **https://blogs.lse.ac.uk/inequalify/files/2017/12/Recleaiming-the – Reproduction-of Adivasi- Knowledge. Pdf.**

Author in this paper tries to establish the importance of tribal knowledge and literature that most oftern assimilate with folklore. With this article he deals with many important question of under-representation of tribal knowledge, text and literature in mainstrueam publishing industry that still see tribal knowledge as inefficient to be represented in mainstream knowledge production. The politics of languae and its nuance in translation and publication of tribal literary the one that authors deals with in the article.

2. **Sayar Singh Chopra, Tribal Indentity Concerns in Literature: A Critical study of Gopinath Mohanty's 'he Ancestor**.

Tribe mans a group of peole living at a particular place from times immemorial. Tribe's identities are differently by named at different places according to their geographical positioning, their social stratification in the society and so on which makes them citve from others. Ribes are rich in their culture, customs and folk tradition etc. Thhere are few authors all over the world who writing tribal identities in literature and their social life is rich in their creative works. The foremost objective of this research paper is to analyses the tirbes issue in literature as a discourse in societal, customs, traditional, rituals within the reference of the writings of Gopinath Mohanty's The Anceston,.

3. **Prathama Banerjee, Writing the Adivasi: Some Historigraphical Notes, The Indian Economic And Social History Revie, 19th Jan., 20166, Sage.**

This essay the posiblity of a new field of research called Adivasi/Tribal studies. Have It reflects on how Adivasi history and Adivasi subjectivity have evolved both in the domain of disciplinary knwolede's and in India's national and regional politics.

**VI. <u>ఇంటర్‌ప్రిటేషన్‌:</u>** సమసమాజంలో ఏ విషయాన్ని వివరించాలన్నా కూలంకుషంగా మాట్లాడుకోవాలన్నా కొన్ని ప్రత్యేక పద్ధతులలో ఉపయోగించుకోవాలి. శాస్త్రం అంటే నిజ నిరూపణ కాబట్టి మనం చెప్పే విషయాలు కూడా పరిశీలన ద్వారా, అధ్యాయనం ద్వారా విశ్లేషణ చేయాలి. ప్రతీ పాఠశాల ఒక్కో ఆకారంలో నిర్మాణం జరుగుతుంది. అక్కడ కనీస సౌకర్యాలను గవర్నమెంటు అందిస్తుంది. ముఖ్యంగా ట్రైబల్స్ స్కూల్స్‌లో ఎన్నో మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి. వసతి గృహాలు ఏర్పాట్లు జరుగుతున్నాయి. విద్యార్థుల సంక్షేమం కోసం కొన్ని విద్యా కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుంది. గిరిజన విద్యార్థుల పట్ల విచక్షణ చూపకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలి. వారిలో అసభ్యకర ప్రవర్తనను నిర్మూలించేలా చేయాలి. వారికి మంచి పోషకాహారం అందించడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుంది. వారి కోసం అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. ఇప్పటికి గిరిజన విద్యార్థులలో 'సికెల్‌సెల్ ఎనీమియా' సమస్యలు రాకుండా అదుపు చేయాలి. మిడ్డే మీల్ కార్యక్రమాలు స్కూల్లో అమలు చేయడం వలన విద్యార్దులకు ఉపయోగకరంగా ఉంటుంది. గిరిజన విద్యార్దుల కోసం కొన్ని ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులను గవర్నమెంటు మరింత మెరుగుపరచాలి. వారి కోసం వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలి. ఏరియా హాస్పిటల్స్‌లో సదుపాయాలను పెంచాలి. మనిషి అన్ని పరిస్థితులలో ఒకే విధంగా ఉండడు. కాబట్టి మానసికంగా కొన్ని విషయాలలో వెనుకబడి ఉంటాడు. సరైన నిర్ణయాలు తీసుకోలేడు. అలాంటి విద్యార్థులకు మంత్రణం ఇవ్వాలి. సమస్యలను తెలుసుకోవడం, పరిష్కార మార్గాలను చూచుకొనేలా ప్రతీ ఒక్క టీచర్ విద్యార్దుల దగ్గర ప్రవర్తించాలి. గిరిజన విద్యార్థులను మానసికంగా ధృడ పరచాలి. దీని కోసం కొంత అనుభవం అనేది కూడా విద్యార్థులు పరిగణలోనికి తీసుకోవాలి. ప్రతీ విషయాన్ని ఛాలెంజ్‌గా తీసుకొనే అలవాటును పెంపొంధించుకోవాలి.

భవిష్యత్‌లో బడి ఈడు పల్లిలు బడి బయట ఉండుటకు వీలు లేని విధంగా మన పాఠశాల విద్యా వ్యవస్తను బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉంది. దీనికి గాను పాఠశాల ఆవాసములో ఉన్న పిల్లలందరూ ఆయా పాఠశాలలలో చేరుటకు కావలసిన భౌతిక మానవ వనరులను కల్పించుకోవాలి. అదే విధంగా బడిలో చేరిన పిల్లలు బడిలోని కార్యక్రమాలు ఇష్టం లేకనో, బడిలోని బోధన ఇష్టం లేదనో, బడిలో స్వేచ్ఛ లేదనో, దండనలు లేదా మరే కారణం చేతనైనా పిల్లలు బడి మానివేయకుండా కావలసిన చర్యలన్నింటిని చేపట్టవలసిన అవసరం ఉంది.

ప్రతే ఒక్కరూ విద్యలో భాగస్వామ్యం కావాలి. చెప్పే విషయాన్ని విద్యార్దికి కృత్యాల రూపంలో పనిచేస్తూ నేర్చుకునే పరిస్థితులకు తీసుకెళ్ళాలి. మానసిక ఆరోగ్యాన్ని విద్యార్దులకు అందించాలి. ట్రైబల్ విద్యార్థులు ట్రై చేస్తే సాధించలేనిది ఏమీ లేదు అని నిరూపించేలా వారిని ముందుకు తీసుకెళ్లాలి. ప్రతీ సమస్యను క్లిష్ట తరం చేసుకోకుండా సులభ పద్ధతిలో పరిరక్షించాలి.

ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించి వున్న టక్నాలజీని వివిధ రంగాల్లో ఉపయోగిస్తున్నారు. పరిపాలనా రంగంలో వివిధ అధికార పత్రాల జారీ కోసం ఉపయోగపడే ప్రింటింగు ప్రెస్ మరియు కంప్యూటర్స్ కూడా ఉపయోగపడుతున్నాయి. వైద్య రంగంలో ఎన్నో విధాలుగా ఎన్నో జబ్బులను నిర్ధారించే యాంత్రిక విభాగం అనేది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. టెక్నాలజీ అనేది ఈనాటికి అటవీ ప్రాంతాల వారికి ఆమడ దూరంలో ఉంటుంది. పరిస్థితులు అనుకూలించుట లేదు. కాబట్టి ట్రైబల్స్‌కి టెక్నాలజీని అందించే మార్గాన్ని కల్పించాలి. మన పాఠ్య పుస్తకాలలో కూడా టెక్నాలజీ పాత్రను తెలుసుకునేలా అంశాలను క్రోఢీకరించి విద్యార్థులను ముందుకు నడిపించాలి.

**VII. ఫైండింగ్ :** పాఠశాలలు అనేవి మన జీవితాశయాలను మార్చేది కాబట్టి పాఠశాలలు ఎన్ని ఉన్నా, ఎంతమంది టీచర్సు ఉన్నా ఇప్పటికీ మారు మూల ప్రాంతాలలో కొన్ని చోట్ల స్కూల్స్ లేవు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నత చదువులు అభ్యసించాలంటే దూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని వారి తల్లిదండ్రులు పిల్లల్ని చదివించకుండా వారి వారి సొంత పనులలో నిమగ్నం చేస్తున్నారు. కాబట్టి తల్లి దండ్రులలో చదువు పట్ల అవగాహన కల్పించాలి. పాఠశాల భవన నిర్మాణాలు పిల్లలకి సౌకర్యంగా వుండాలి. వసతి గృహాలులో పిల్లలు అధికంగా వుండం తద్వారా గదులు సరిపోక పోవడం వల్ల అపరి శుభ్రత అనేది చోటు చేసుకుంటుంది. ముఖ్యంగా గిరిజన పాఠశాలలలో, ఆశ్రమ పాఠశాలలలో ఈ సంఘటన సంభవిస్తుంది. చదువు చెప్పే గురువులే గిరిజన విద్యార్థులను ఇబ్బంది పెట్టడం, విద్యార్థులతో అసాంఘిక కార్యకలాపాలు చేయడం కొంతమంది చేస్తున్నారు. ఆ విషయం ఏ న్యూస్ పేపరు చూచినా, ఏ మీడియాలో న్యూస్ చూచినా ఇప్పటికీ ఇలాంటి విషయాలు వినడం ఇబ్బందికరంగా ఉంటుంది. కాబట్టి గిరిజన విద్యార్థులు కూడా మన సొంత పిల్లలు లాగ చూచే ధోరణి ప్రతీ టీచరులో వుండాలి. అప్పుడే ఉపాధ్యాయులకు ఒక సముచిత స్థానాన్ని విద్యార్థులు యిస్తారు. చాలా మంది పేరెంట్స్ గవర్నమెంటు జాబ్స్ చేస్తున్నారు గాని, వారిలో కొంతమంది యొక్క పిల్లలు పట్టణాలలో ప్రైవేటు స్కూల్స్‌లో చదువుతున్నారు. అలా చేయడం తప్పు లేదు గాని ఇక్కడ మన గవర్నమెంటు స్కూల్లో చదివే విద్యార్థుల ప్రగతి గూర్చి చాలా మందికి చాలా అపోహలు, అనుమానాలు వస్తున్నాయి. కానీ కొంతమంది ఏమనుకుంటారంటే నా పిల్లలకి మాత్రం ప్రైవేటు స్కూల్లో చదువు బాగా వస్తుందని తను పనిచేసే గవర్నమెంటు స్కూల్స్‌లో చేర్పించడం కొంతమంది చేయరు. కాని మనలో కొంతమంది నా స్కూల్ రోల్ పెరగాలి అని అనుకుంటాము కాని, మన పిల్లవాడిని మన గవర్నమెంటు స్కూల్లో చదివించకుండా చేస్తాము. అంటే మన పిల్లలకి ఒక న్యాయం, బయట పిల్లలకి ఒక న్యాయమా? ఇది ఎంతవరకు సమంజసమో మనసాక్షినే ప్రశ్నించుకోవాలి. పిల్లల మధ్య తారతమ్యం చూపరాదు. విద్యార్థుల జీవితాన్ని ఉన్నత శిఖరాలవైపు నడిపించేలా ఒక సన్మార్గంలో నడిపించే బాధ్యత మరియు ఒక గొప్ప అవకాశమనేది ఒక ఉపాధ్యాయునికి మాత్రమే ఉంది. తద్వారా గిరిజన విద్యార్థులలో ఆలోచనలకు పదునుపెట్టే మార్గాన్ని మనం సూచించేవారిగా సమాజానికి రోల్ మోడల్‌గా నిలబడుతూ వుండాలి.

ఒక టీచర్ చేసే పని ఏమిటో ఆ పనిని మాత్రమే ప్రభుత్వం చేయనివ్వాలి. అంటే బోధన అనేది సరైన విధానంలో చేయనివ్వాలి. పిల్లవాన్ని సమగ్రంగా/సంపూర్ణంగా తీర్చి దిద్దనివ్వాలి. మనిషికి ఉండేవి రెండు చేతులు మాత్రమే కాబట్టి వాటికి వంద పనులను చేసేలా / ఇతర కార్యకలాపాల్లో పాల్గొన నివ్వరాదు. ఉదాహరణకి టాయిలెట్ పొటోలు, వివిధ యాప్‌ల ఫొటోలు, ఎలక్షన్ విధులు, జనాభా లెక్కలు మొదలైన పనుల్లో నిమగ్నమయ్యేలా చేయరాదు. ఈ కార్యకలాపాల వల్ల పిల్లలకు చెప్పే చదువు నిమిత్తం సరైన సమయాన్ని ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారు.

**VIII. <u>ముగింపు:</u>** గవర్నమెంటు డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ కాలేజీ, ఐటిడిఏ, రంపచోడవరంలో ఎస్. సూర్యనారాయణ అనే నేను ఫౌండేషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ లెక్చరర్ గా పని చేయుచున్నాను. SIEMAT వారు సూచించిన డవలప్‌మెంట్ ఆఫ్ మాడ్యుల్స్ ఫర్ స్కూల్ లీడర్‌షిప్ అకాడమీ వారు ఇచ్చిన సీరియల్ నెం.ఇ లో 19వ అంశం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ వెల్ బీయింగ్ సపోర్టు కు సంబంధించిన థీమ్ : ప్రొవైడింగ్ సేఫ్, హెల్దీ మరియు రిసోర్స్‌ఫుల్ లెర్నింగ్ స్పేసెస్ అనే విషయంపై మాడ్యుల్‌ను విజయవంతంగా తయారు చేయడం జరిగింది.

దీనిలో భాగంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ / గురుకులాలు / ఇఎంఆర్ఎస్ పాఠశాలలకు సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పరిశీలించడం జరిగింది. 'U' ఆకారం, 'H' ఆకారం, 'L' ఆకారం, 'I' ఆకారాలలో వున్న పాఠశాలలకి ఎంట్రన్స్ మరియు ఎక్జిట్‌కి చాలా సౌకర్యవంతంగా వున్నాయి. ప్రభుత్వం వారు మంచి బిల్డింగు హాస్టల్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకు కూర్చొని తినే విధంగా డైనింగ్ హాల్, వాటర్ సౌకర్యం అన్నీ సమకూర్చడం జరిగింది.

ఒకే వయస్సులో వుండే పిల్లలలో ఇగో ఫీలింగ్ ఎక్కువగా వుంటుంది. టీచర్స్ చొరవ చూపి పరిష్కారం చూపించాలి. న్యూట్రీషన్ ఫుడ్, ఆరోగ్యానికి సంబంధించిన పర్యవేక్షణ, విద్యా సౌకర్యాలు చాలా బాగా వున్నాయి. విద్యార్థులలో రక్త హీనత లేకుండా 'HB' కౌంటు పెరిగే విధంగా మెనూని తయారు చేసారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పిల్లల యొక్క శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తున్నారు.

ఈ తరంలో బోధనకు సంబంధించి డిజిటల్ క్లాస్ రూమ్స్, 'IFB' పేనల్స్, స్మార్ట్ టి.వి., ట్యాబ్స్ సౌకర్యాలను కల్పిస్తూ గిరిజన పిల్లల సాంకేతిక అభివృద్ధికి తోడ్పడుతున్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఎన్నో ప్రయోగాత్మక కార్యక్రమాలను చేపడుతుంది. ఈ విద్యా రంగానికి సంబంధించి పాఠశాల విద్యాశాఖ, సర్వశిక్ష అభియాన్, వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలు, జాతీయ ఆరోగ్య మిషన్, శిశు సంక్షేమ శాఖ, పారిశుధ్య శాఖ అన్నీ కలిసి గిరిజన విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయుచున్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం వారు ఐటిడిఏ లను ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులను మంజూరు చేస్తున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) దృష్టిలో ఆరోగ్యం అంటే కేవలం వ్యాధి లేకపోవడం, బలహీనతను ఉండటంమాత్రమే కాదు, పూర్తి శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సు. శ్రేయస్సు అంటే శారీరక మానసిక భావోద్వేగ, సామాజిక ఆరోగ్య కారకాల సమ్మేళనం.

మనం ప్రతిరోజూ తినే ఆహారంలో రుచి లేకపోతేనే మనం ఎంతో బాధగా ఫీలవుతాము. మనం తినే భోజనం 24 గంటలలో అరిగిపోయేదాని కోసం అంత ఆలోచించేటప్పుడు విద్యార్థుల జీవిత కాలానికి ఉపయోగపడే, అత్యధిక ప్రభావం చూపించే విద్యపై ఎందుకు మనం కొన్ని సందర్భాలలో నిర్లక్ష్యంగా ఉండిపోవలసి వస్తుంది? కాని ముఖ్యంగా గవర్నమెంటు పాఠశాలలలో చదివే పిల్లలపై కొంతమంది సరైన దృష్టిని చదువు పట్ల పెట్టలేక పోతున్నారు. ఎవరైతే పిల్లల సమగ్రాభివృద్ధికి తోడ్పడతారో వారితోపాటు మనం కూడా చేయి చేయి కలిపి సమాజ నిర్మాణానికి.

# IX. BIBLIOGRAPHY:

Aiyappan A. (1948) Socio Economic Condition of the Tribes of the province of An Evaluation Study on of working of Lamps in Karnataka Registrar Cooperative Society, Governmennt of Karnataka, Bangalore.

Annual Reports, Ministry of Tribal affairs, Government of India, New Delhi.

Ashish Bose et.al. (1990) Demography of Tribal Development, B.R. Publishing Corporation, Bahura N.K. and Mohanthi (2007) Anathropological Economics Tribal Development aand Globalization, Dominant Publishers and Distributors, New Delhi.

Bardhan A.B. (1973) The Tribal Problem in Indai, Communist Party of India New Delhi.

Bash Sharma (2006) Editor, Anthropology of Primitivetribes in India, Editor Sart Chand Roy Institute Tribal Studies Ranchi, Serial Publication New Delthi.

Bhapindar Singh (1985) Tribal development: A Critique the Indian Journal of Public Administrative, July Septmber, Vol. XXXI, No. 3.

Bhowmick, PK (1975) Re-tribalisation – Community in search of a New Industry, Man and Life, Vol. No. 1&2.

Bose NK (1971) Tribal Life in India, National Book Trust, New Delhi.

Burman BK Roy (1994) Indigenous and tribal people, A Mittal Publication, New Delhi.

Care, GM (1983) Tribal Development in India, Kurukshetra, 21(10).

Channa S. M. Et.al (2004) Religion and Tribal Society social life and belief stystems, Cosmo Publications, New Delhi.

Chattopadyaya, Kamaladevi (1978) Tribalism in India, Vikas publishing House, New Delhi,, Chauhan IS (1077) Cultural Change in Tribal Life, Economics and Political weekly 5:2081-2082.

Das BK (1984) Male Kudiya: Ethnographic Study of Scheduled Tribes Directorate of Census oprations, Bangalore.

Das Gupta KK (1974) A Tribal History of Ancient India, Nava Bharat publicers, Calcutta.

Das Gupta LR (1998) Health Care Encyclopedia of India Tribes, yojana, Vol. 42, No. 4

Dash Sharma (2006) Anthropology of Primitive Tribals in India, Serial publication, New Delhi.

Debar UN (1961) Scheduled Areas and Scheduloed Tribes Commissionn, Vol. 1, Government of India, New Delhi.

Directorate of schedule tribe welfare office Various Reports.

Doshi SL (1997) Emerging Tribal Image Rawat Publications, New Delhi.